teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 208 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 26 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5


Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## డిసెంబరు 20 వరకు కొనసాగనున్న పార్లమెంటు సమావేశాలు

సమావేశాలు నిర్మాణాత్మకంగా కొనసాగాలి : ప్రధాని



న్యూ ఢిల్లీ, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి మొదలై డిసెంబరు 20 వరకు కొనసాగనున్నాయి. సోమవారం సభలకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని మోడీ పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లారు. పార్లమెంట్ సమావేశాలు నిర్మాణాత్మకంగా కొనసాగాలని కోరారు. చర్చల్లో సభ్యులంతా పాల్గొనాలని సూచించారు. ఇటీవల జరిగిన పలు ఎన్నికల్లో అధికార దాహం ఉన్న పార్టీలను ప్రజలు తిరస్కరించారని అన్నారు. పదికెడు మంది కూడా లేని సభ్యులు సభను అడ్డుకుంటామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సరైన చర్చ జరుగాలని ప్రతిపక్షాలను వేడుకుంటున్నట్లు తెలిపారు. కొందరు కావాలనే కుట్రపూరితంగా సభను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరకుండా అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని పార్టీల్లోనూ కొత్త సభ్యులు ఉన్నారు. కొత్త సభ్యులకు సభలో అవకాశం రావాలని అభిప్రాయపడ్డారు.




# కలెక్టర్ కార్యాలయ ఆదేశాలు DEO బేఖాతర్

ప్రజావాణి దరఖాస్తుకూ.. చర్యలు శూన్యం

సమాచారం ఇవ్వరు.. ఆదేశాలను పాటించరా..?


పౌర హక్కులన్నా.. కలెక్టర్ ఆదేశాలన్నా లెక్కే లేదా..!

ప్రభుత్వ అధికారి అంటేనే.. జవాబుదారితనం

జవాబే ఇవ్వకపోతే.. జవాబుదారిగా లేనట్టే

DEOని సస్పెండ్ చేయాలని పౌరుడి పిర్యాదు



...i/c Mandal Educational Officer, Parkal & AA O/o District Educational Officer, Hanumakonda with a request to furnish the information about details student fees vide ref. cited.

In this regard, you are here by directed to furnish the information as sought by the applicant to submit report within (15) days without fail.

"Treated as Most Important & Urgent under RTI Act, 2005"

Encls: (As above)

//Attested//
SUPERINTENDENT

Yours faithfully,
Sd/- Y.V. Ganesh
Coordinating Officer &
for District Collector,
Hanumakonda





పౌరులకు కల్పించబడ్డ చట్టబద్ధమైన హక్కులను అందించడంలో మండల స్థాయి నుండి మొదలు జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యంగా.. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారు. దీనితో వారిపై ఉండే జవాబుదారితనాన్ని విస్మరిస్తూ అధికారాన్ని కాస్త వాళ్ళ హక్కు ఐయినట్లు.. అంతా వాళ్ళ ఇష్టం అన్నట్లు నియంతలాగా వ్యవహరిస్తున్నారు. ఇదే తరహాలో ఇటీవల హనుమకొండ జిల్లాలోని జిల్లా విద్యా కార్యాలయంలో ఓ స.హ దరఖాస్తుదారునికి ఇలాంటి అనుభవమే ఎదురైంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి సమాచారం అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయబడినప్పటికి ఆదేశాలను గౌరవించబడలేదు, ఆదేశాల దిక్కారం జరిగింది. అంతే కాదు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార నిమిత్తం ప్రజావాణిలో చేసిన దరఖాస్తుకు కూడా సమాధానం లేదు. వివరణ, ఆధారాలతో చేసిన దరఖాస్తుదారు చేసిన దరఖాస్తులకు దిక్కు లేదు. చట్టబద్ధమైన సమాచార హక్కు చట్టం అమలులో బాధ్యతారాహిత్యం (పౌర హక్కు అణచివేతకు గురి, హక్కు వినియోగించుకోవడం బంగం కలిగించడం) లాంటి పరిస్థితులు దరఖాస్తుదారుడిని అధికారం ఉన్నది చట్టాలను అమలు చేయడానికి కాదా.. చట్టాలను చుట్టాలను చేసుకోడానికేనా అనే ప్రశ్నర్థకంలో పడేసింది.

- హనుమకొండ, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్)

.. వివరాలు

# రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రణాళికలు




ఊపందుకున్న విమానాశ్రయాల విస్తరణ ప్రణాళికలు

ఎయిర్‌పోర్టు అభివృద్ధికి 8 నెలల గడువు లక్ష్యంగా చర్యలు

విమానాశ్రయాల విస్తరణ ప్రణాళికలు ఊపందుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త విమానాశ్రయాల ఏర్పాటు కోసం ప్రణాళికలు వేగవంతం చేస్తోంది. ప్రస్తుతం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే వినియోగంలో ఉండగా, బేగంపేట విమానాశ్రయం పరిమిత వినియోగం కింద మాత్రమే ఉంది.



తెలంగాణ బ్యూరో, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తాజాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, రామగుండం, కొత్తగూడెం, ఆదిలాబాద్ ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి పై దృష్టి పెట్టామని ప్రకటించారు. గతంలోనూ ఈ ప్రాజెక్టులకు సంబంధించి కొన్ని ప్రాథమిక

మిగతా 2 లో




# తెలంగాణలో కూత పెట్టనున్న కొత్త రైళ్లు

ఎక్స్ వేదికగా తెలంగాణ బీజేపీలో పోస్ట్


తెలంగాణ బ్యూరో, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో త్వరలో కొత్త రైళ్లు కూత పెట్టనున్నాయంటూ తెలంగాణ బీజేపీ తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ లో ప్రగతి పట్టాలపై తెలంగాణ రైలు.. మోడీ సారథ్యంలో కొత్తపుంతలు అని పేర్కొంది. తెలంగాణలో 2024 -25 గాను రూ.5,071 కోట్లతో కేంద్ర ప్రభుత్వం కొత్త లైన్ల నిర్మాణం, విద్యుద్దీకరణ, డబ్లింగ్

మిగతా 2 లో

# గౌతమ్ ఆదాని రూ.100 కోట్లను నిరాకరించిన ప్రభుత్వం

ఆదాని గ్రూప్ పై ఆరోపణల దృశ్యా నిర్ణయం

వివాదాల్లో ఇరుక్కోవడం ఇష్టం లేదని ఆదాని గ్రూప్‌కు లేఖ



హైదరాబాద్, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ గౌతమ్ ఆదాని ఇచ్చిన రూ.100 కోట్ల నిధులను తీసుకునేందుకు నిరాకరిస్తున్నామని

మిగతా 2 లో

# సీఎం ఢిల్లీ పర్యటనలపై ప్రతిపక్షాల విమర్శలు

విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

ఢిల్లీ టూర్ మంత్రివర్గ విస్తరణ, రాజకీయాల కోసమో కాదు

క్లారిటీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తన ఢిల్లీ పర్యటనలపై ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం వెళ్తోన్న ఢిల్లీ టూర్ మంత్రివర్గ విస్తరణ కోసమో, రాజకీయాల కోసమో కాదని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కూతురు

మిగతా 2 లో

# డీప్ ఫేక్ స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

ట్విట్టర్‌లో తెలంగాణ పోలీసులు అవగాహన




.. వివరాలు 2లో



# రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ల పూర్తి

ఏడాది పొడవునా వేడుకలు

నవంబర్ 26న ప్రారంభంకానున్న వేడుకలు

.. వివరాలు 2లో

# సీఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలపై కేటీఆర్ సెటైర్లు

తామేం రేవంత్‌లా ఢిల్లీ గులాములం కాదు

మా జెండా.. ఎజెండా తెలంగాణ అభివృద్ధే

ఎక్స్ వేదికగా తీవ్ర కేటీర్ ఆరోపణలతో పోస్ట్



హైదరాబాద్, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు సంధించారు. తాజా ప్రెస్‌మీట్‌లో ఢిల్లీ పర్యటనలపై రేవంత్ మాట్లాడుతూ కేటీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యంగ్యంగా మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఎక్స్ ద్వారా

మిగతా 2 లో

# ఊపందుకున్న కాళేశ్వరం కమిషన్ విచారణ

పునఃప్రారంభమైన విచారణ

ఈసారి 52 మంది ఇంజినీర్లను ప్రశ్నించనున్న ఘోష్ కమిషన్



.. వివరాలు 2లో

# తెలంగాణలో హైకోర్టులో పట్నం పిటిషన్ దాఖలు

సుప్రీం తీర్పు ప్రస్తావించిన పిటిషనర్ తరుపు న్యాయవాది

పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

.. వివరాలు 2లో




# పాఠశాల విద్యార్థిని మృతి పట్ల స్పందించిన హరీష్ రావు

విద్యార్థిని మృతికి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి

బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు వాఖ్యలు

.. వివరాలు 2లో






# కలెక్టర్ కార్యాలయ ఆదేశాలు DEO బేఖాతర్

పౌరులకు కల్పించబడ్డ చట్టభద్ధమైన హక్కులను అందించడంలో మండల స్థాయి నుండి మొదలు జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యంగా.. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారు. దీనితో వారిపై ఉండే జవాబుదారితనాన్ని విస్మరిస్తూ అధికారాన్ని కాస్త వాళ్ళ హక్కు ఐయినట్లు.. అంతా వాళ్ళ ఇష్టం అన్నట్లు నియంతలాగా వ్యవహరిస్తున్నారు. ఇదే తరహాలో ఇటీవల హనుమకొండ జిల్లాలోని జిల్లా విద్యా కార్యాలయంలో ఓ స.హ దరఖాస్తుదారునికి ఇలాంటి అనుభవమే ఎదురైంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి సమాచారం అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయబడినప్పటికి ఆదేశాలను గౌరవించబడలేదు, ఆదేశాల దిక్కారం జరిగింది. అంతే కాదు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార నిమిత్తం ప్రజావాణిలో చేసిన దరఖాస్తుకు కూడా సమాధానం లేదు. వివరణ, ఆధారాలతో చేసిన దరఖాస్తుదారు చేసిన దరఖాస్తులకు దిక్కు లేదు. చట్టభద్ధమైన సమాచార హక్కు చట్టం అమలులో బాధ్యతారాహిత్యం (పౌర హక్కు అణచివేతకు గురి, హక్కు వినియోగించుకోవడం బంగం కలిగించడం) లాంటి పరిస్థితులు దరఖాస్తుదారుడిని అధికారం ఉన్నది చట్టాలను అమలు చేయడానికి కాదా.. చట్టాలను చుట్టాలను చేసుకోడానికేనా అనే ప్రశ్నర్థకంలో పడేసింది.



హనుమకొండ, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా విద్యా కార్యాలయంలో మరియు పరకాల మండల విద్యా కార్యాలయంలో రెడ్డి శేఖర్ అను స.హ దరఖాస్తుదారుడు రాష్ట్ర మరియు జాతీయ విద్యా చట్టాల ద్వారా, నిర్ధిష్ట నిబంధనల మేరకు నిర్వహించబడుతున్న ప్రయివేట్ పాఠశాలలకు సంబందించిన పలు అంశాలతో కూడిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం నిబంధనల మేరకు కోరగా ఇవ్వకపోవడంతో తదుపరి జిల్లా విద్యా కార్యాలయంలో మొదటి అప్పీల్ చేయగా అప్పుడు కూడా సమాచారం రాకపోవడంతో జిల్లా కలెక్టర్ మరియు స.హ చట్టం సమన్వయ అధికారికి పిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మోస్ట్ ఇంపార్టెంట్ మరియు అర్జెంట్ అనే పాదాలను వాడుతూ లేఖ నెం RC.No.C 4/1772/2024 తేదీ 2024 అక్టోబర్ 26 ద్వారా దరఖాస్తుదారుడికి సమాచారం 15 రోజుల్లో అందించాల్సిందిగా ఆదేశాలను జారీ చేయడం జరిగింది. సుమారు 30 రోజులకు కావస్తున్నప్పటికీ సమాచారం అందించబడలేదు. అంతే కాక నాలుగు వేరు వేరు సమాచార దరఖాస్తులు అనగా అప్పుళ్లు, ఆధారాలతో కూడిన వివరణ దరఖాస్తులను చట్టభద్ధమైన, చట్టాల్లోని నిబంధనల మేరకు, అధికారికంగా జరిగిన ప్రాసెస్, అనుమతులు, ఇతర నిబంధనలకు సంబందించిన అంశాలతో వేరు వేరు సందర్భాల్లో చేసిన ఇట్టి దరఖాస్తులను ఒకే ఒక లేఖ ద్వారా ఓ కేసు కోర్టులో 2015 నుండి పెండింగ్ లో ఉందంటూ ఈ కారణంగా సమాచారం ఇవ్వలేమంటూ నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు. కాగా ఈ వేరు వేరు దరఖాస్తులకు ఆ ఒక్క కేసుకు సంబంధం ఏంటి అనే వివరణ లేకుండా.. ఇవ్వకుండా దరఖాస్తులను తిరస్కరించడం విడ్డూరంగా ఉందని దరఖాస్తుదారుడు శేఖర్ అన్నారు. వారు తెలిపిన కోర్ట్ కేసుకు దరఖాస్తుదారుని దరఖాస్తుల తిరస్కరణకు సంబంధం ఏంటో తెలుపకుండా తిరస్కరించడం సరికాదు, కావున కోర్టులో పెండింగ్ ఉన్న కేసు వివరాలు అందించాల్సిందిగా.. అప్పుడే తిరస్కరనకు కారణం


"Treated as Most Important & Urgent under RTI Act, 2005"
Encls: (As above)
//Attested//
SUPERINTENDENT
Yours faithfully,
Sd/- Y.V. Ganesh
Coordinating Officer &
for District Collector,
Hanumakonda



చెప్పినట్లు అవుతుందని విద్యాకార్యాలయంలోని సెక్షన్ అధికారిని సంప్రదిస్తే మరో దరఖాస్తు చేసుకోండి అప్పుడే వివరణ, కారణం ఇస్తాం.. లేదంటే ఇవ్వం అంటూ నిర్లక్ష్య సమాధానం రాగా జిల్లా విద్యా కార్యాలయ అధికారులు చేసిన దరఖాస్తుల తిరస్కరణ పక్కదోవ పట్టించే సమాచారంగా ఉన్నట్లుగా భావించి దరఖాస్తుదారుడు రెడ్డి శేఖర్ మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో పిర్యాదు చేయగా ప్రజావాణిలోనే జిల్లా విద్యా అధికారికి ఫార్వర్డ్ కావడం జరిగింది. ఇదివరకు లేఖలో తెలిపిన అసంపూర్తి విషయమే కనుక కారణాన్ని మరియు సంబంధిత నకలు కాపీలను సత్వరమే అందించాల్సిందిగా కోరినప్పటికి నేటికీ 23 రోజులవుతున్నా సమాచారం, స్పందన శూన్యం. ప్రజాపాలన కార్యక్రమం అనేది ప్రభుత్వం పాలనలో అతి ముఖ్యమైనది. ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటే సత్వర చర్యలు ఉంటాయి, జిల్లా కలెక్టరే స్వయంగా ఆదేశిస్తారు.. తప్పక న్యాయం జరుగుతుంది అనే నమ్మకం ఉంటుంది అక్కడికి వెళ్లే పౌరులకు. ఈ సందర్భంలో జిల్లా విద్యా కార్యాలయ అధికారులు ప్రజావాణి దరఖాస్తు పట్ల స్పందించకపోవడం ప్రజావాణి కార్యక్రమంపై పౌరులకు విశ్వసం కోల్పోయే పరిస్థితిని నెలకొల్పిందని రెడ్డి శేఖర్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి ఆదేశించినప్పటికి స్పందించకపోవడం, సమాచారం ఇవ్వకపోవడం అనేది కచ్చితంగా ఆదేశాలను దిక్కరించడమే, కాగా ఆదేశాలను దిక్కరించడం వెనుక ఉన్న రహస్యం ఏంటో అర్థం కావడం లేదని దరఖాస్తుదారుడు రెడ్డి శేఖర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వారి అవినీతి, అధికార దుర్వినియోగం, అక్రమ ధ్రువీకరణలు బట్టబయలు అవుతాయనే ఉద్దేశ్యంతోనే సమాచారం ఇవ్వడం లేదా అనే సందేహం కలుగుతున్నదని రెడ్డి శేఖర్ సందేహించారు. కలెక్టర్ కార్యాలయం నుండి జారీ చేయబడ్డ ఆదేశాలను అమలు చేయని, పౌరుల చట్టభద్ధమైన హక్కుల అమలులో బాధ్యతరాహిత్యంగా వ్యవహరించిన ఇట్టి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని నవంబర్ 25న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ని కి పిర్యాదు ద్వారా రెడ్డి శేఖర్ కోరారు. అంతే కాక ప్రభుత్వాలు చేసే చట్టాలను గౌరవిస్తూ.. అమలు పరుస్తూ.. ప్రజల ఆత్మవిశ్వసాన్ని పెంచాలని, అధికారుల నిజాయితీ, జవాబుదారితనాన్ని పెంచి ప్రజలలో పాలనపై నమ్మకాన్ని పెంచాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కాగా జిల్లా కలెక్టర్ ఈ విషయంలో తీసుకునే చర్యలు పౌర హక్కుల, వారి గౌరవ ఆదేశాల అమలు పట్ల నిర్లక్ష్యానికి గుణ-పాఠంగా ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## తెలంగాణలో కూత పెట్టనున్న కొత్త రైళ్లు

మొదటి పేజీ తరువాయి

పనులు చేపట్టినట్టు బీజేపీ పేర్కొంది. కాంగ్రెస్‌తో పోల్చితే ఎన్డీఏ హయాంలో మెరుగైన అవకాశాలు కల్పించిందని.. పదేళ్లలో బడ్జెట్ కేటాయింపులు కూడా 20 శాతం పెరిగినట్టుగా వెల్లడించింది. 27 కొత్త స్టేషన్ల నిర్మాణంలో, 73 కొత్త రైళ్లు తెలంగాణకు రావడంలో కేంద్రం కృషి చేస్తోందని.. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో తెలంగాణ రైల్వే రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని బీజేపీ చెప్పుకొచ్చింది. ఇప్పటికే పలుచోట్ల కొత్త రైల్వేస్టేషన్లు, కొత్త రైల్వే మార్గాలతో పాటు విద్యుద్దీకరణ, డబ్లింగ్ పనులు, రైల్వే స్టేషన్ల సుందరీకరణ పనులను కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే.

## ఊపందుకున్న కాళేశ్వరం కమిషన్ విచారణ

తెలంగాణ బ్యూరో, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ విచారణ ఊపందుకుంది. కొన్ని రోజులుగా ఆగిపోయిన విచారణ సోమవారం నుంచి పునఃప్రారంభం కానుంది. సోమవారం 14 మంది ఇంజినీర్లను జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారించనుంది. విచారణలో భాగంగా డీఈ, ఏఈలు కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. మంగళవారం మరో 14 మంది ఇంజినీర్లను కమిషన్ విచారించనుంది. ఈసారి మొత్తం 52 మంది ఇంజినీర్లను ఘోష్ కమిషన్ ప్రశ్నించనుంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లు కమిషన్‌కు చేరాయి. ఇంజినీర్ల తర్వాత ఐఏఎస్ అధికారులను విచారించనున్నారు. వారి తర్వాత కాంట్రాక్టర్ల పిలిచి పలు ప్రశ్నలు సంధించనున్నారు. అకౌంట్స్ డిపార్ట్మెంట్ అధికారులను సైతం కాళేశ్వరం కమిషన్ విచారణ చేయనుంది. ముఖ్యంగా ప్రాజెక్టు నిధుల సేకరణ, బదిలీ అంశంపై కమిషన్ ఫోకస్ పెట్టింది. ఈ మేరకు పలు ప్రశ్నలు సంధించనుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలను సైతం బహిరంగ విచారణకు పీసీ ఘోష్ కమిషన్ పిలిచే అవకాశం ఉంది. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేసీఆర్‌ను సైతం విచారించే యోచనలో కమిషన్ ఛైర్మన్ ఘోష్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం మూడు బ్యారేజీలకు చెందిన కీలక అంశాలను జస్టిస్ చంద్రఘోష్ సేకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల నిర్మాణంపై విధాన నిర్ణయం తీసుకున్న వారితోపాటు ఆ నిర్ణయాల్లో భాగస్వాములైన మాజీ కీలక ప్రజాప్రతినిధులను విచారణకు పిలిచే అవకాశాలున్నాయి. విచారణ తుది దశకు చేరుకోగా అందర్ని విచారించిన అనంతరం ఈ ఏడాది డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ నివేదిక ఇవ్వనున్నారు.

## గౌతమ్ ఆదాని రూ.100 కోట్లను నిరాకరించిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

తెలిపింది. దేశవ్యాప్తంగా ఆదాని గ్రూప్ పై రేగుతున్న దుమారాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రిగా నాకు, మా మంత్రి వర్గానికి లేనిపోని వివాదాల్లో ఇరుక్కోవడం ఇష్టం లేదని అందుకే ఆదాని గ్రూప్ కు వారి నిధులు తీసుకోవడం లేదని లేఖ రాశామని తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులు, యువతకు అంతర్జాతీయస్థాయి స్కిల్స్ నేర్చుకోడానికి ఎంతో ముందుచూపుతో స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పామని, దానికి సీఎస్ఆర్ నిధుల కింద ఏ కంపెనీ అయినా నిధులు అందివ్వవచ్చు అని వెల్లడించారు. అదేవిధంగా ఆదాని ఇస్తే తీసుకున్నామని, అది మా ఇంట్లోకి ఇచ్చింది కాదని రాష్ట్ర యువత కోసం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ల పూర్తి

న్యూ ఢిల్లీ, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేటి నుంచి ఏడాది పొడవునా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తవుతోంది. దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా ఉత్సవాలు నవంబర్ 26, 2025 వరకు కొనసాగుతాయి. నవంబర్ 26, 1949న, భారత రాజ్యాంగ సభ 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన రాజ్యాంగాన్ని ఆమోదించింది. సంబరాల్లో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు న్యూఢిల్లీలో మాట్లాడుతూ, సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పార్లమెంట్. ఇది కేవలం పార్లమెంటు వేడుక కాదని, యావత్ దేశానికి సంబంధించిన వేడుక అని అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనాలని రిజిజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హమారా సంవిధాన్, హ్యాండ్ అమరా స్వాభిమాన్ అనే ప్రచార ట్యాగ్‌లైన్‌తో ఈ వేడుకలు నిర్వహించబడుతున్నాయి మరియు రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని గౌరవించడమే లక్ష్యంగా, దానిలో పొందుపరచబడిన ప్రధాన విలువను పునరుద్ఘాటించారు.

## డీప్ ఫేక్ స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రజలకు తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూనే ఉంటారు. ఈ నేపథ్యంలో డీప్ ఫేక్ స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండాలంటూ ట్విట్టర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. డీప్ ఫేక్ పై ప్రజలకు ట్విట్టర్‌లో అవగాహన కల్పించారు. నకిలీ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ఫోటోలు మరియు వీడియోలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలు అపరిచితుల చేతిలో వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ప్రొఫైల్ లాక్‌లను ఉపయోగించాలని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని కూడా సూచించారు. కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ఫోటోలు మరియు వీడియోలను ఫేస్ బుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అవసరానికి మించి షేర్ చేస్తారని, ఇలా చేయడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశం ఇచ్చినట్టే అని తెలిపారు. మనం పోస్ట్ చేసే ఫోటోలు, వీడియోలను ఉపయోగించి డీప్ ఫేక్స్ సృష్టించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగించేటప్పుడు ప్రైవసీ సెట్టింగ్‌లను మర్చిపోవద్దని సూచిస్తున్నారు. మనం పోస్ట్ చేసే ఫోటోలు, ఆడియోలో వాయిస్ మాడ్యులేషన్ లో తేడాలు, ఆడియో క్వాలిటీలో తేడాలను గుర్తించవచ్చని వారు తెలిపారు. సోషల్ మీడియా ఎక్కువగా వాడేవారిని సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేస్తారని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## సీఎం ఢిల్లీ పర్యటనలపై ప్రతిపక్షాల విమర్శలు

మొదటి పేజీ తరువాయి

విహహం కోసమే ఢిల్లీ వెళ్తున్నానని క్లారిటీ ఇచ్చారు. ఈ ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో 2024, నవంబర్ 25న సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఢిల్లీ పర్యటనలపై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారు వాళ్లలా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికో కేసుల మాఫీ, బెయిల్, పైరవీల కోసమో మేం ఢిల్లీకి వెళ్లట్లేదని కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చించేందుకు వెళ్తున్నామని కౌంటర్ ఇచ్చారు. 28 సార్లు ఢిల్లీకి వెళ్లారని విమర్శిస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణకు రావాల్సిన నిధులకు కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తా నిధులు సాధించుకుంటానని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేశామని లోక్ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి దిశానిర్దేశం చేస్తామని తెలిపారు. ఎయిర్ పోర్టు, మెట్రో రైలు అంశాలతో పాటు కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న నిధులపై చర్చిస్తామన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, అనుమతులపై తాను అందుబాటులో ఉన్న కేంద్రమంత్రులను కలుస్తానని చెప్పారు. కేంద్రంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అంటకాగి బయ్యారం, కాజీపేట ఫ్యాక్టరీలు రాకుండా చేసిందని ఫైర్ అయ్యారు. మేం మాత్రం రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటి కోసం కేంద్రంతో కొట్లాడి సాధించుకుంటామని మీ కడుపు మంట మీ దు:ఖాన్ని మేం పట్టించుకోమని అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలపై కేటీఆర్ సెటైర్లు

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ స్పందించారు. పదే పదే ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారో తెలియదని కనీసం ఒక్క రూపాయి కూడా తేలేకపోయారని, దీనిపై నిలదీయాల్సిన అవసరం తెలంగాణ పౌరులుగా తమకు ఉందని అన్నారాయన. అలాగే బడేభాయ్, చోటామియాలు ఈడీ దాడులు బయటపడకుండా ఉన్నారంటూ తీవ్ర ఆరోపణలే చేశారు కేటీఆర్. తామేం రేవంత్‌లా ఢిల్లీ గులాములం కాదని పోరాటం తమ రక్తంలోనే ఉందని, మా జెండా మా ఎజెండా ఎన్నటికీ తెలంగాణ అభివృద్ధే అంటూ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారాయన. 'ఢిల్లీకి వెళ్లేది వాళ్లలా కాళ్లు పట్టుకోవడానికి కాదు' అని అన్నారు.

## రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి


చర్యలు చేపట్టినప్పటికీ, వివిధ కారణాల వల్ల అవి పూర్తి కాలేదు. అయితే, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. మామూనూరు ఏయిర్ పోర్ట్ పునరుద్ధరణకు శ్రీకారం చుడుతుంది ప్రభుత్వం. వరంగల్‌లో మామునూరు విమానాశ్రయం గతంలో నిజాం కాలంలో వాణిజ్య ప్రయాణాల కోసం వినియోగించారు. ఇప్పుడు 696 ఎకరాల భూమిని కేటాయించడంతో ఏయిర్ పోర్ట్ పునరుద్ధరించబడుతుందనే ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ప్రాథమికంగా చిన్న విమానాల రాకపోకల కోసం దీన్ని అభివృద్ధి చేయాలని, తదుపరి దశలో పెద్ద విమానాలు, కార్గో సర్వీసులకు అనుకూలంగా మార్పులు చేయాలని ప్రణాళికలు ఉన్నాయి. మొదటి దశలో మామునూరు విమానాశ్రయాన్ని




చిన్న విమానాల రాకపోకలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నారు. మాస్టర్ ప్లాన్ తయారీ, ఎయిర్‌పోర్టు అభివృద్ధికి 8 నెలల గడువును లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పెట్టుకుంది. రెండో దశలో పెద్ద విమానాలు, కార్గో విమానాల ఆపరేషన్‌కు వీలుగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది రామగుండం, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,000 ఎకరాలకు పైగా భూమి కేటాయింపు జరగనుంది. రామగుండంలో, బసంత్‌నగర్ వద్ద ఒకవైపు పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఆదిలాబాద్‌లో సుమారు 1,592 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు అధికారులు అక్కడ భూసేకరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుంది. పౌరవిమానయాన శాఖలో తెలుగు ప్రతినిధి.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నందున కేంద్రం నుంచి అనుమతుల విషయంలో సహకారం లభించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

## తెలంగాణలో హైకోర్టులో "పట్నం" పిటిషన్ దాఖలు

హైదరాబాద్, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సంచలనం సృష్టించిన లగచర్ల దాడి ఘటనలో బొమ్రాస్‌పేట పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తెలంగాణలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం (నవంబర్ 25) హైకోర్టులో విచారణ జరిగింది. బొమ్రాస్‌పేట పోలీసులు లగచర్ల దాడి ఘటనలో 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చిన పిటిషనర్ తరుపు న్యాయవాది. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు పెట్టవద్దన్న సుప్రీం తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించారు. పోలీసుల తరుపున కేసుల వివరాలను అదనపు



అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ అందించారు. లగచర్లలో జరిగిన దాడి ఆధారంగా పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారని తెలిపారు. సోమవారం ఇరువైపులా వాదనలు ముగియడంతో పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. కాగా, వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయం స్వీకరించేందుకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై గ్రామస్తులు దాడి చేశారు. రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపిన ఈ ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ రెడ్డిని ఏ1గా, బీఆర్ఎస్ కార్యకర్త భోగమోని సురేష్‌ను ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ కేసులో అరెస్ట్ అయిన పట్నం నరేందర్ రెడ్డి జ్యుడిషియల్ రిమాండ్ లో భాగంగా ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు.

## లగచర్ల కేసులో క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తాం

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

అరెస్టు అయిన 24 మందితో కమిషన్ సభ్యులు భేటీ

అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని సీఎంను కోరుతాం



హైదరాబాద్, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి లగచర్ల కేసులో క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తామని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం సోమవారం పర్యటించింది. అనంతరం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో లగచర్ల ఘటనలో అరెస్టు అయిన 24 మందితో కమిషన్ సభ్యులు భేటీ ములాఖత్ అయ్యారు. ఈ భేటీ అనంతరం బక్కి వెంకటయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని సీఎంను కోరుతామని చెప్పారు. ఘటన జరిగి 10 రోజులు దాటినా ఇప్పటికి గ్రామస్థులు భయాందోళనలో ఉన్నారని, కలెక్టర్ పై దాడి ఘటన దురదృష్టమే కానీ అమాయకులను జైల్లో పెట్టారన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారన్నారు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## పాఠశాల విద్యార్థిని మృతి పట్ల స్పందించిన హరీష్ రావు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): వాంఖిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి పట్ల బీఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు. శైలజకు కన్నీటి నివాళి అని సంతాపం ప్రకటించారు. విద్యార్థిని మృతికి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థినిల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, వారి తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని మండిపడ్డారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా సెప్టెంబర్ 30న కలుషిత ఆహారం తిని వాంఖిడి ఆశ్రమ పాఠశాలలోని పలువురు విద్యార్థినిలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కాగా వారిలో శైలజ అనే విద్యార్థిని 22 రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ నేడు తుది శ్వాస విడిచింది. గత కొద్దిరోజులుగా శైలజను వెంటిలేటర్ పై ఉంచిన నిమ్స్ వైద్యులు, అత్యాధునిక చికిత్స అందించినప్పటికీ ఫలిత, లేకపోయింది.





తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆదానీని చుట్టుముడుతున్న కేసులు

భారత ఆర్థిక వ్యవస్థ, భారత రాజకీయ రంగంతో దాదాపుగా విడదీయలేని పేరు.. ఈ 'అదానీ'. ప్రస్తుతం అదానీ సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు ఫైల్ అయింది. అలాంటి ఇలాంటి కేసు కాదు. అదానీ కంపెనీ లంచం ఇచ్చిందా ఇవ్వలేదా? ఇస్తే ఏ రాష్ట్రంలో, ఎవరెవరికి, ఎంతెంత ఇచ్చారు? అమెరికా దగ్గర ఈ వివరాలన్నీ ఉన్నాయ్.. విత్ ప్రూఫ్స్. ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయల లంచం ఇచ్చారనే లెక్కలు ఎక్సెల్ షీట్‌లో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో, ఫోన్లలో రికార్డ్ అయ్యాయి. అవన్నీ.. అమెరికా కోర్టు ముందు ఉన్నాయి.ఇండియాలో లంచం ఇస్తే అమెరికాలో కేసు ఎందుకు' అని. దానికి చాలా ఇంట్రస్టింగ్ ఆన్సర్ ఉంది.అమెరికాలో ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ అనే ఓ చట్టం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం నుంచే ఉందనుకోండి. కాని, ఆ చట్టంలో లూప్‌హోల్స్‌ను సరిచేస్తూ మరింత పకడబ్బందీగా తయారు చేశారు. ఆ చట్టం ప్రకారం.. 'ఏ కంపెనీ అయినా అమెరికాలో నిధులు సమీకరిద్దాం అని అనుకుంటే.. అప్పుల రూపంలో గానీ, బాండ్స్ ఇష్యూ చేసి ఫండ్స్ సేకరించడం గానీ చేయాలనుకుంటే.. సదరు కంపెనీకి క్లీన్ రికార్డ్ ఉండాలి. అఫ్‌కోర్స్ అది అమెరికా కంపెనీ కాకపోయినా సరే.. కచ్చితంగా ట్రాక్ రికార్డ్ క్లీన్‌గా ఉండాల్సిందే. ప్రపంచంలో చాలా దేశాల్లో వ్యాపారం చేస్తున్నాం.. అమెరికాలోనూ వ్యాపారం చేస్తాం అంటే కుదరదు. ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ప్రకారం.. నిజాయితీగా వ్యాపారం చేసే కంపెనీ అయి ఉండాలి. ఒకవేళ.. లంచాలు ఇచ్చి బిజినెస్ చేస్తే.. 'ఆ లంచం ఇచ్చేది అమెరికాలోనే కాకపోవచ్చు, వేరే ఎక్కడైనా కావొచ్చు'.. ఒకవేళ లంచం ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్టు తేలితే.. అమెరికాలో ప్రాసిక్యూట్ చేయొచ్చు. అదానీ విషయంలో జరిగింది ఇదే.ఇంకాస్త డిటైల్డ్‌గా చెప్పుకోవాలంటే. సపోజ్ ఓ పాకిస్తాన్ కంపెనీ ఉందనుకోండి. ఆ కంపెనీ విపరీతంగా లంచాలు ఇచ్చి, అవినీతి చేసి, తన వ్యాపారాన్ని విస్తరించిందే అనుకుందాం. అలాంటి కంపెనీ గనక అమెరికాలో వ్యాపారం చేస్తే 'ఈ ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్'పై సంతకం చేయాలి. అంటే మీనింగ్.. 'మేం అవినీతి చేయలేదు, అక్రమాలకు పాల్పడలేదు, నిజాయితీగానే వ్యాపారం చేశాం' అని ఒప్పుకోవడం అన్నమాట. ఒకవేళ దానిపై సంతకం చేసి, ఎప్పుడైనా లంచాలు ఇచ్చి, అవినీతి చేశారనే ఆరోపణలు వస్తే మాత్రం అమెరికా వదిలిపెట్టదు. సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన కియా కంపెనీ గురించి కూడా చెప్పుకోవాలి. కియా మోటార్స్ అమెరికా కంపెనీ కాదు. అది దక్షిణ కొరియా కంపెనీ. ఆంధ్రప్రదేశ్‌కు కియా కంపెనీ వస్తున్నప్పుడు 'కూడా ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్' మీద సంతకం చేయాల్సిన సందర్భం వచ్చింది. 'మీకు ఏమైనా లంచాలు ఇచ్చారా, బిడ్డింగ్‌లో గానీ, మరే ఇతర సందర్భంలో గానీ అవినీతి జరిగిందా' అని ఆ చట్టం ప్రశ్నిస్తుంది. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం కియాతో ఒప్పందం చేసుకున్నప్పుడు ఈ యాక్ట్‌పై సంతకం చేసింది. ఎందుకంటే.. అక్కడ ఎలాంటి అవినీతి జరగలేదు కాబట్టి. సో, కియా అమెరికాలో వ్యాపారం చేస్తున్నందుకు, అవి ప్రొడ్యూస్ అయ్యేవి అనంతపురంలో కాబట్టి ఆ యాక్ట్‌పై సంతకం చేసింది. ఇప్పుడు అదానీపై వచ్చిన ఆరోపణలు చూద్దాం. అదానీ కంపెనీ ఇండియాలో వ్యాపారం చేస్తూ, కొందరు అధికారులకు లంచం ఇచ్చిందనేది అమెరికా కోర్ట్ ఆరోపణ. సో, ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ కింద అది చట్టవిరుద్ధం. అందుకే, ఇండియాలో లంచం ఇచ్చిందనే ఆరోపణలకు అమెరికాలో కేసు ఫైల్ అయింది గౌతమ్ అదానీపై. అదానీ అంటే ఒక్క కంపెనీ కాదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ, అదానీ పవర్.. ఇన్ని కంపెనీలు ఉన్నాయి. ఆ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లోని 'అదానీ గ్రీన్ ఎనర్జీ'పైనే ఈ ఆరోపణలన్నీ. ఈ అదానీ గ్రీన్ ఎనర్జీ అనే కంపెనీ బాండ్ల రూపంలో అమెరికాలో 600 మిలియన్ డాలర్ల నిధులు సేకరించాలనుకుంది. అంటే, మన కరెన్సీ ప్రకారం అటుఇటుగా 5వేల 600 కోట్ల రూపాయలు. బాండ్లు, అప్పుల రూపేణా మొత్తం 25వేల కోట్ల రూపాయల వరకు సేకరించారు. ఇంత అప్పు తీసుకుంటున్నప్పుడు.. ఆదాయం కూడా చూపించాలిగా. తన వ్యాపారం, వచ్చే ఆదాయం, అందులోని లాభాల గురించి చెప్పి మరీ నిధుల సమీకరణకు వెళ్లింది అదానీ గ్రీన్ ఎనర్జీ. తమకు అన్ని ట్యాక్సులు పోనూ.. 20 ఏళ్లలో 16వేల 800 కోట్ల రూపాయల లాభం వచ్చే సోలార్ ఎనర్జీ బిజినెస్‌పై అగ్రిమెంట్లు చేసుకున్నామని చెప్పింది. ఏకంగా 17వేల కోట్ల లాభం వచ్చే అగ్రిమెంట్స్ చూపించింది కాబట్టి.. అప్పులు ఇచ్చేందుకు, కంపెనీ బాండ్లు కొనేందుకు చాలామంది ఆసక్తి చూపారు. అమెరికన్ ఇన్వెస్టర్లతో పాటు కెనడా, ఇతర దేశాల ఇన్వెస్టర్లు కూడా నిధులు సమకూర్చిన వాళ్లలో ఉన్నారు. అయితే.. ఇక్కడే అసలు కిటుకు దాగుంది. అమెరికాలో ఇలా ఫండ్స్ సేకరించాలన్నా సరే.. ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ప్రకారం సంతకం చేయాలి. అదానీ కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు కూడా. కాని, ఆ తరువాత తేలిందేంటంటే.. తమకు 17వేల కోట్ల రూపాయల లాభం వస్తుందని చెప్పి.. ఏవైతే అగ్రిమెంట్లు కుదుర్చున్నారో.. ఆ అగ్రిమెంట్ల వెనక లంచం వ్యవహారం జరిగిందనేది ప్రధాన ఆరోపణ. లంచం అంటే పది కోట్లో, వంద కోట్లో అనుకునేరు..! ఏకంగా 2100 కోట్ల రూపాయలను భారతదేశంలోని వివిధ రాష్ట్రాల అధికారులకు లంచంగా ఇచ్చారనేది అమెరికా కోర్టు చేసిన భారీ ఆరోపణ.. ఇండియాలో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని పెంచుదాం అనే థీమ్ ఎప్పటి నుంచో ఉంది. ఇందులో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్లను ఎంకరేజ్ చేస్తున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' షార్ట్‌కట్‌లో 'సెకి' అనే సంస్థ ఉంది. ఈ కంపెనీ నుంచి రాష్ట్రాలు గ్రీన్ ఎనర్జీని కొంటాయి. అంటే.. సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ అన్నమాట. జనరల్‌గా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నుంచి విద్యుత్ కొంటే ఎలాంటి ఇష్యూ ఉండదు. ఎందుకంటే.. కేంద్రం సంస్థ నుంచి కొనే కరెంట్‌కు లంచాలు, అవినీతి చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదు కాబట్టి. కానీ, ఇందులోనే ఓ తిరకాసు ఉంది. ఈ 'సెకి' అనే సంస్థకు రాష్ట్రాల అవసరాలు తీర్చేంత సోలార్ పవర్ జనరేట్ చేసే సామర్థ్యం లేదు. సెకి అనేది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థే అయినా.. అది కూడా ప్రైవేట్ కంపెనీల నుంచే కరెంట్ కొనేది.

# భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం


**– జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు**
**– కొత్తగూడెంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటనలో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అక్కడ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు, అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నిచర్, మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్‌కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చుతే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్‌ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్, ఐటీసీ,హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని,గోదావరిని నౌకాయానానికి ఉపయోగించుకున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ.400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెంను తప్పకుండా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి


**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీడియా కేంద్రం, జీ6, జీ5/ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట, నర్మెట, దేవరుప్పుల మండలాల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులని ఆడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అదనపు కంప్యూటర్ లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయ రాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఈ– డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సి పి ఓ ప్రకాష్, డి డి పోచం, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణినీ,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. అన్నారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ట్రైబల్ మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు లో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణమ్మ తో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు మరియు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా మరియు మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. అధికారులందరూ తమ పరిధిలోని హాస్టల్స్ ను వ్యక్తిగతంగా వెళ్లి పరిశీలించి, హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితులు ఉన్న సమస్యలపై ఫోటో లతో కూడిన నివేదిక అందించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటి కి అప్పుడు పరీక్షించి రిజిస్టర్లలో సంతకం చేయాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ లలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ లోని వంట గదులలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూమ్ లో భద్రపరచాలన్నారు. ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు తామే తమ ప్లేట్లను శుభ్రం పరచుకోకుండా, హాస్టల్స్ లో వర్కర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్రపరిచేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్ మరియు పాఠశాలల్లో పరిశుభ్రమైన మరియు నాణ్యమైన ఆహారం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు మరియు హాస్టల్ వార్డనులదే అని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముందుగా అన్ని హాస్టల్స్ ను అధికారులు సందర్శించి సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పనిచేస్తున్నాయి లేదా కొత్తగా ఎన్ని కావాలి అనే పూర్తి వివరాలను నివేదికలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్ లో మరుగుదొడ్ల సదుపాయాల గురించి నివేదికల అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన మరియు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని, దానికి గాను కావలసిన పరికరాలు లేదా వస్తువులు, నెలకొన్న సమస్యలు నివేదికలు అందజేయడం ద్వారా వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎనర్జీ ఎస్, ఎం సి సి మరియు డిసిసి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 11 గంటలకు అధికారులందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ క్రింద కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా కంప్యూటర్ ఆపరేటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రజా ప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు అందరి గృహ సర్వే పూర్తి అయినది లేనిది సరిచూసుకోవాలని తాసిల్దారులను ఆదేశించారు. ఏ ఒక్క గృహం వదలకుండా 100 శాతం సర్వే పూర్తి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మృతిరాలి కుటుంబానికి చల్లా పరామర్శ..



పరకాల, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి తల్లి పెండ్లి శాంతమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడంతో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించినవారిలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులుతదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



పాలకీడు, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బెట్టే తండా గ్రామంలో ఇరువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.ధీరావత్ శారద, మాలోత్ బుల్లి లకు ఒక్కొక్కరికి రూ 1,0016.00 విలువ గల చెక్కులు మంజూరు కాగా పాలకవీడు మండల తహసిల్దార్ కమలాకర్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మాలోతు మోతిలాల్ నాయక్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్, శ్రీను,కిషన్ వినోద్ అశోక్ నాగేశ్వరావు సురేష్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సేవలందిస్తున్న క్రిస్టియన్ సంస్థలు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న క్రిస్టియన్ సంస్థలు దరఖాస్తులు అందించాలి. వివిధ రంగాలలో విశేష సేవలు అందిస్తున్న క్రిస్టియన్ సంస్థలు, వ్యక్తులు గౌరవ సత్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి బి. రవీందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ఎంపిక చేయబడిన క్రైస్తవ సంస్థల అర్హులైన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం చే గౌరవ సత్కారం పొందుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. సామాజిక సేవ రంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా తదితర రంగాలలో పది సంవత్సరంల పైబడి విశేషమైన సేవలు అందిస్తున్న క్రైస్తవులు విద్యాసామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరములు పైగా సేవ చేస్తూ ఉన్న క్రైస్తవ సంస్థలు ఈ గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులుగా పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, సంస్థలు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలను సంబంధిత జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారికి ఈనెల 23వ తేదీ నుండి స్వీకరిస్తున్నందున డిసెంబర్ 5వ తేదీల్లోగా తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ ఎఫ్ –25, సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం, జనగామ చిరునామాకు దరఖాస్తులను అందచేయాలన్నారు. నామినేషన్లు %ఌఌ్.స్త్రఌఎటఌ.అఅ% అంతర్జాలమునందు గానీ లేదా జనగామ లోని జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము లో పొందవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు 040-2391067 నంబర్ కు సంప్రదించాలన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్)::ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా



సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలి

## – జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యలయంలో వైద్యాధికారులకు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్ లతో జరిపిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 2వ తేధి నుండి 15వ తేధి వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమములో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని అన్నారు. అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహిస్తు గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరము



ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలని, స్త్రీలకు సంబంధిచిన రుగ్మతలు ఏమైనా ఉంటే వాటిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి గాని రిఫర్ చేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, యెల్లయ్య, వనకర్,లవరం, ఆరోగ్య విద్యా బోధకులు, రాజు, గీత, పురుషోత్తమ్,శారధ, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, వైద్యాధికారులు, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్, అంగన్వాడీల్లో కలెక్టర్ తనిఖీలు

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రం, జామండ్లపల్లి, ఆశ్రమ హై స్కూల్ బాలికలు, ముత్యాలమ్మగూడెం, టీజీ డబ్ల్యూ ఆర్ఇఐఈఎస్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. పిల్లలకు స్వచ్ఛమైన రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు,

స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల యొక్క వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపల్లు ,ఆర్ సి ఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని, ప్రత్యేక అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.




కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి, కేజీ విబి, మోడల్ హై స్కూల్ నేరెడ, డోర్నకల్ ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, డోర్నకల్లో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాల నిర్వహణపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వ సూచనల ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులు

## – ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాహాొతెలిపారు. వివిధ పథకాల అధ్యయనం తో పాటు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాశస్త్యం కలిగిన వరంగల్ నగరం, నర్సంపేట ఇకో టూరిజం సందర్శించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కు చెందిన 8 మంది డి స్థాయి అధికారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థికహా అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్‌వారితో ముఖాముఖి మాట్లాడారు. వరంగల్ జిల్లాలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళ శిశు సంక్షేమం, మిషన్ భగీరథ తదితర శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు.

### డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలో పర్యటన

కాగా కేంద్ర ప్రభుత్వ డి లెవల్ అధికారుల బృందం నవంబర్ 24 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, వరంగల్ జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 25 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లోని లక్నేపల్లి, మాగ్దూమ్పూర్, గ్రామాల్లో, మ్యూనిసిపాలిటీలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అంశాలపై అధ్యయనంతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రాంతీయ మేనేజర్ కుమారస్వామి తదితరులు హాజరయ్యారు.

# చేపపిల్లల పంపిణీలో చేతివటం చూపిస్తున్న కాంట్రాక్టర్లు

## – పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం
## – అన్నపూర్ణ సాగర్ లో దొంగచాటుగా పొయ్యాల్సిన అవసరం ఏముంది
## – జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

చిన్నకోడూర్, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్ మత్స్యకారుల భవిష్యత్తును చిన్నాభిన్నం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీస్మించుకొని ఉన్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. చిన్నకోడూరు మండలం రంగనాయక సాగర్ పైన సోమవారం నాడు మాజీ రైతుబంధు డైరెక్టర్ మెడికల్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలతో కలసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నిరసన తెలిపి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముదిరాజుల గురించి గొప్పలు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్లల పంపిణీ అన్యాయం చేస్తున్నాడని వారు అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం సగానికి పైగా కోత విధిస్తే అరాకొర పంపిణీ చేస్తున్న చేప పిల్లల్లో చీకటి కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయని అందుకు నిదర్శనం రాత్రిపూట దొంగ చాటున అన్నపూర్ణ రిజర్వాయర్లో చేప పిల్లల్ని వదలడం అని అన్నపూర్ణ సాగర్లో ఐదు లక్షల పైన చేప పిల్లలు పోయాల్సి ఉండగా కేవలం 1,70,000 మాత్రమే చేప పిల్లలు పోసి కాంట్రాక్టర్లు అధికారులు చేతులు దులుపుకోవాలని జేబులు నింపుకోవాలని చూశారని వారు అన్నారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ రావు ఆధ్వర్యంలో ముదిరాజ్ లకు నూతన సొసైటీలు ఏర్పాటు చేస్తూ 100 శాతం సబ్సిడీ కింద ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి ముదిరాజ్ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధిని కోరుకున్నారని అదేవిధంగా చేపలకు వేటకు వెళ్లే మత్స్యకారులకు సైకిల్ మోటారు సబ్సిడీ కింద పంపిణీ చేశారని అదేవిధంగా ముదిరాజ్ మత్స్యకార మహిళలకు మొబైల్ క్యాంటీన్లో కోసం హటోలు టెంపుల్ ఇచ్చి మహిళలను కూడా మహారాణులుగా చూడాలని కెసిఆర్ ఆకాంక్షించాడని కానీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షసుడై ముదిరాజ్ మత్స్యకారులను నిండా ఉంచాలని చూస్తున్నాడని బలహీన వర్గాలను అణిచివేస్తూ ఉన్నత వర్గాలకు మొగ్గు చూపుతున్నాడని వారికి పెద్ద పీట వేస్తున్నాడని ముదిరాజ్ మత్స్యకారులు రేవంత్ రెడ్డి కండ్లకు కానరాకుండా అయ్యారని వారు మండిపడ్డారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, ఇట్టమేన శ్రీనివాస్, కీసరి పాపయ్య లతోపాటు రాజన్న సిరిసిల్ల టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు గౌరవేని సుమన్, సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా ఇన్చార్జ్ రాగుల రాజు, టిఆర్ఎస్ నాయకులు కొత్త శంకర్, పడిగే లింగం, పెడతనపల్లి నాగరాజ్, కొత్త బాలరాజ్ తదితరులు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమరాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి లతో పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించడమైనది. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 107 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూసంబంధిత సమస్యల పై 43, డిఆర్డిఓ 12, కలెక్టరేట్ సూపర్డెంట్ సెక్షన్ 9, డిఎంఎంహెచ్ఓ 6, జిల్లా విద్యాశాఖ 3, జిల్లా సంక్షేమ శాఖ 1, ఇరిగేషన్ శాఖ 5 ,జిల్లా వ్యవసాయ శాఖ 4, జెడ్పి సీఈఓ 2, జిడబ్ల్యుఎంసీ 6, రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీస్ 2, ఉపాధి కల్పన శాఖ 3, సివిల్ సప్లై 2, లీడ్ బ్యాంకు మేనేజర్ 1, జిల్లా పంచాయతీ శాఖ 3 ,ఎస్సీ కార్పొరేషన్ 4 ,ఎండోమెంట్ 1, దరఖాస్తులు వచ్చాయని,



వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జనగామ మండలం, సంజయ్ నగర్ చమన్ కు చెందిన టి. మల్లయ్య, ఇళ్ల మధ్యలో బెల్టు షాపును నిర్వహించుకోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ బెల్టు షాపును తీసివేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. నెల్లుట్ల గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన జె. సత్తయ్య, జనగామ ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలో వచ్చిన 50 పోస్టులలో వార్డు బాయ్ పోస్టుకు దరఖాస్తు చేసుకోగా, లిస్టులో ఆయన పేరు వచ్చినా కూడా ఇవ్వడం లేదని, కావున ఆ పోస్టు ఇప్పించుట కోసం దరఖాస్తు చేసియున్నారు. వెల్దండి గ్రామం, నర్మేట మండలానికి చెందిన నక్కల వెంకటయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ భూమిని తన తండ్రి పేరిట ఉన్నందున ఆయన పేరుకి మార్చి పాస్ బుక్ ఇచ్చుట గురించి అర్జీ ద్వారా కోరారు. వావిలాల గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన పేరం మహేందర్, తన ఇంటి గోడ పక్కన ఉన్న పేరం శ్రీనివాస్ చింత చెట్టు వల్ల తన ఇంటి గోడల్లోకి ఆ చెట్టు వేర్లు వెళు_న్నందున, అలాగే కోతుల మూకతో ఇంటి పై కప్పు పాడవుతున్నందున,



ఆ చెట్టును తొలగించుట గురించి వినతిపత్రం అందజేశారు. ఫతేపూర్ గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన డి. సుందర్, తనకు చెందిన వారసత్వ భూమి పట్టా చేయుట కొరకు అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (42) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, డీపీఓ స్వరూప, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు

హనుమకొండ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007పై హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హెల్ప్ ఏజ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే హాజరై మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయ సేవలను అందిస్తుందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ సంబంధిత కార్యాలయాలన్నింటిలోనూ వృద్ధులకు ప్రత్యేక సేవలను అందించాలని అన్నారు. కార్యాలయాలకు వచ్చే వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సత్వర సేవలందించాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో వయోవృద్ధుల చట్టంపై




అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వయోవృద్ధులను వారి పిల్లలు, కుటుంబీకులు పట్టించుకోనట్లయితే రెవెన్యూ డివిజనల్ ఆధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ అధికారి శ్యాం కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ, ఇతర జిల్లా అధికారులతో పాటు వయోవృద్ధుల సంక్షేమ సంస్థ విద్యారణ్యపురి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు లేని ప్రైవేట్ హాస్పిటల్లపై చర్యలు తీసుకోవాలి

**– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి తిరుపతి**

హనుమకొండ, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలు పాటించని హనుమకొండ నగరంలోని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి తిరుపతి, అధ్యక్షులు కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య కు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు హాస్పిటల్లో అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు వైద్యం పేరుతో విపరీతంగా పైసలు వసూలు చేస్తూ దోచుకుంటున్నారని, టెస్టులు స్కానింగ్ లో కమిషన్లు తీసుకుంటున్నారని, ఓపి,ఐపీల పేర్లతో ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పేషెంట్లను దోచుకుంటున్న ఇప్పటివరకు ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, కాకాజి కాలనీలో నివాసం ఉండే ఇండ్లలో హాస్పటలను ఏర్పాటు చేసుకొని కనీసం పార్కింగ్ స్థలాలు కూడా లేవని, జిల్లా కేంద్రంలోని ఇంత దోపిడీ జరుగుతున్న కనీసం జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ



లేదని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రైవేటు హాస్పటల్ యజమాన్యాలు రెచ్చిపోతున్నారని ఇప్పటికైనా స్పందించి నిబంధనలు పాటించని అధిక పైసలు వసూలు చేస్తున్న ప్రవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నేతలు కోరారు.

# కుల గణన సర్వే డేటా నమోదులో పొరపాట్లు ఉండకూడదు

**జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వే డేటా నమోదులో ఎలాంటి. పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా భద్రత పాటించాలని తెలిపారు. ఏదేని సమాచారం బయటికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సూపర్ వైజర్లు పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నమోదులు చేయాలని సూచించారు. నమోదులు తదుపరి ఎంపిడిఓ కార్యాలయాల్లో భద్రపరచాలని తెలిపారు. సమాచారం బయటకు పోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీలో భద్రతా పాస్‌వర్డులను ఉపయోగించడం



చాలా ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు. డేటా ఎంట్రీలు, ఆన్లైన్ సమయంలో సాఫ్ట్‌వేర్ భద్రత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతీ కాలాన్ని సూక్ష్మ పరిశీలన చేస్తూ నమోదు చేయాలని అన్నారు. సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తరచుగా తనిఖీలు చేస్తూ ప్రక్రియ పారదర్శకంగా జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇవన్నీ పాటించడం ద్వారా డేటా భద్రతతో పాటు, నమోదు ప్రక్రియలో నాణ్యత ఉంటుందని అన్నారు. నమోదు ప్రక్రియలో కాలాలను పరిశీలించి రోజుకు ఎన్ని ఫారాలు నమోదు చేస్తున్నారని డేటా ఎంట్రీ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పేర్లు, ఫోన్ నంబర్లు కూడా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రత్యేక అధికారి సమీక్ష

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): సోమవారం ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, విద్యుత్, మెగా ప్రాజెక్టు అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనలు మేరకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక రవాణా లో వే బిల్స్, ట్రాన్సిట్ ఫారాలు జారీ చేయాలని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని తెలిపారు. భూ సేకరణ పూర్తి చేసిన ప్రాంతాల్లో వెంటనే పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను ఆదేశించారు. వచ్చే నెల 5వ తేదీన డ్రై రన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. డ్రై రన్ నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని, సమన్వయం లోపం లేకుండా



కార్యాచరణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం, పనుల ప్రాముఖ్యతను ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మైనింగ్ ఏడి జయరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్డిఓ మంగిలాల్, మెగా ప్రాజెక్టు ఏజిఎం వైవి రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి

**– వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

నేరేడుచర్ల, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో వామపక్ష రైతు సంఘాలు, పట్టణ మరియు గ్రామీణ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నదని అందుకని ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు యావత్ ప్రజానీకం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాల చెవికిఎక్కడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేటైజేషన్ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషను జాతీయ సహకార విధానములో భాగంగా



ఐసిఏఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధనల ఒప్పందాలను రద్దు చేయాలని గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరానికి రెండు వందల రోజులు అమలు చేయాలని రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని పెండింగ్ బకాయిలు చెల్లించాలని పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేయాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సద్దల నాగరాజు వీరస్వామి ఉన్నారు.

# వచ్చే నెల 3వ తేదీ వరకు జిల్లాలో కేంద్ర అధికారుల బృందం పర్యటన

హనుమకొండ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర మానవాభివృద్ధి వనరుల సంస్థ అధికారుల బృందం జిల్లా పర్యటన కు వచ్చారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కేంద్ర అధికారుల బృందం సమావేశమయ్యారు. సోమవారం నుండి వచ్చే నెల మూడో తేదీ వరకు జిల్లాలో ఎనిమిది మంది కేంద్ర అధికారుల బృందం పర్యటన ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్, తాటికాయల, పెద్ద పెండ్యాల, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కామారం, పెంచికల పేట గ్రామాలను సందర్శించనున్నారు. వీటితోపాటు పరకాల మున్సిపాలిటీని కూడా సందర్శించనున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల తీరుతెన్నులను కేంద్ర బృందం పరిశీలించనున్నారు. వీటిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు, కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి చేస్తున్న చర్యలు, నిరుపేదలకు అందించే జాతీయ భద్రత పెన్షన్ (ఎన్వోఏపీ), నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా అమలు జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించనున్నారని జిల్లా అధికారులు వెల్లడించారు. తొలిరోజు పర్యటన లో భాగంగా కేంద్ర బృందం ధర్మసాగర్ మండలం లో ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలనకు వెళ్లారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జడ్పి సీఈవో విద్యాలత, డిఆర్డివో మేన శ్రీను, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ పరిధిలో గ్రామాల తరలింపు

అదిలాబాద్: కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని గ్రామాల తరలింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు.అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులపై మంత్రి కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కీలక సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పిస్తూ.. పునరావాస చర్యలు విజయవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో ప్రత్యేకతను చేకూర్చాయని అభిప్రాయ పడ్డారు. పెరుగుతున్న పులుల ఆహార లభ్యతకు అనుగుణంగా.. జింకల సంఖ్యను పెంచే దిశగా అటవీశాఖ చేపడుతున్న చర్యలపై మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. అక్కమహాదేవి గుహలకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా భూ, జలమార్గాల్లో యాత్రా సౌకర్యం కల్పించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచిం చారు. నల్లమల అటవీప్రాంతంలో సలేశ్వరం జాతరను భవిష్యత్తులో అటవీశాఖ చేపట్టనున్న సర్క్యూట్‌లలో చేర్చే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని నాలుగు గ్రామాలను పునారావ కేంద్రాలకు తరలిస్తున్నట్లుగా అటవీ అధికారులు మంత్రి వివరించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు చెప్పారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మన్ననూర్, మద్దిమడుగు, సోమశిల – దోమలపెంట ఎకో టూరిజం సర్క్యూట్లలో.. ప్రస్తుతం పర్యాటక సేవలు అందిస్తున్నట్లు మంత్రి సురేఖకు వివరించారు.సోమశిల, అమరగిరి ఎకో టూరిజం సర్క్యూట్, దోమలపెంట– శ్రీశైలం ఎకో టూరిజం సర్క్యూట్‌లను రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వన్యప్రాణుల దాడుల్లో మరణించే వారికి పరిహారం రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షలకు పెంపుపై చర్చ జరిగింది. వన్యప్రాణుల దాడుల ఘటనల్లో మరణించిన వారికి ఇచ్చే నష్టపరిహారాన్ని.. రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షలకు పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మొత్తాన్ని రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. 'స్టేట్ లెవల్ కమిటి ఫర్ మిటిగేటింగ్ హ్యూమన్ యానిమల్ కాంఫ్లిక్ట్'తో పూర్తిస్థాయి చర్చల తర్వాత పరిహారం పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రాచాల

దేవరకద్ర, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామిని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దర్శించుకున్నారు. సోమవారం దర్శనానికి వచ్చిన రాచాలకు ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి స్వాగతం పలకగా ఆలయ పూజరులు ప్రత్యేక పూజలు చేసి శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ పేదల తిరుపతిగా ప్రసిద్ది చెందిన కురుమూర్తి స్వామి ఆలయానికి తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే దృఢ సంకల్పంతో ఉన్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే రూ.110 కోట్లతో ఘాట్ రోడ్,ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి శంకుస్థాపన కూడా చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించి సుఖ సంతోషాలతో ఉండాలని



కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, శివశంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో డబ్బులు దోచుకున్న.. సైబర్ నేరస్తుడు

**– కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది**

కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో నివసిస్తున్నటువంటి బాధితురాలికి కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో ఫోన్ రావడం జరిగింది. మీ యొక్క పేరుపైన ఇందిరాగాంధీ ఎయిర్పోర్టులో పార్సల్, రావడం జరిగింది. అందులో చాలా రకాల బ్యాంక్ ఎటిఎం కార్డ్స్ , డ్రగ్స్ మరియు పాస్పోర్ట్స్ దొరికాయి. మీరు వెంటనే ఢిల్లీ పోలీసులతో మాట్లాడాల్సిందిగా వారు కాన్ఫరెన్స్ కాల్ లో ఢిల్లీ పోలీస్ వారిని తీసుకొని రావడం జరిగింది. బాధితురాలు వారి యొక్క మాటలను నమ్మి వారికి,వారు చెప్పినటువంటి బ్యాంక్ అకౌంట్లో రెండు దఫాలుగా దాదాపు ఇరవై ఒక్కటి లక్షల ఎనబై వేల రూపాయలను× పంపించడం జరిగింది. నేరస్తులకు డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేకపోయానని, ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించి వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ సెంటర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి డిఎస్పి నర్సింహారెడ్డి గారు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కేసు విచారించే సమయంలో నేరస్తుడు ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించడం జరిగింది. డీఎస్పీ నరసింహారెడ్డి గారి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ సిబ్బందితో కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ జిల్లాలో తలదాచుకున్న సదాన్న శేఖర్ మహంతి ని పట్టుకోనీ కరీంనగర్ కు తీసుకొని వచ్చి రిమాండ్ కు తరలించడం జరిగింది. నేరస్తుడిని పట్టుకొని విచారించగా వారు భువనేశ్వర్ లో వ్యాపారం చేస్తునట్లు నటించి పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి పేరు పైన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని , ఈ యొక్క బ్యాంక్ అకౌంట్ కు తన అన్న అయినటువంటి సర్వేశ్వర్ మహంతి తో కలిసి బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయడం జరిగిందని తెలిపాడు. బాధితులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం ద్వారా వారు డబ్బులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ కు పంపించేవారని విచారణలో తెలిపారు. ప్రస్తుతం ఇతని అన్న అయినటువంటి సర్వేశ్వర మహంతి ఢిల్లీ పోలీసు లో ఆధీనంలో ఉన్నాడని, ఢిల్లీ రాష్ట్రంలో కూడా కేసులు ఉండటం వల్ల వారు రిమాండ్ నిమిత్తం తీసుకుని పోయారని పోలీసులకు దొరకకుండా ఉండేందుకు సుదాన్సు శేఖర్ తన యొక్క స్వస్థలంలో ఉండకుండా రకరకాల ప్రాంతాలకు వెళ్తున్నాడని విచారణలో వెల్లడించాడు. వీరు నేరం చేయడానికి ఉపయోగించినటువంటి పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 24 కేసులు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మూడు జిల్లాలలో అదేవిధంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, బీహార్, హర్యానా, కర్ణాటక మరియు మహారాష్ట్రలో కూడా వీరి పైన కేసులు ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. నేరస్థుడిని చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్ మేడం మరియు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏస్హెచ్ఓ డిఎస్పి నర్సింహారెడ్డి అభినందించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కస్టమ్స్ పేరుతో, ట్రై పేరుతో వస్తున్నటువంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉంటూ వారికి ఎలాంటి సమాచారాన్ని పంపివ్వకూడదని గుర్తు తెలియనటువంటి అప్లికేషన్ ఫైల్స్ ను డౌన్లోడ్ చేయొద్దని వాటిపైన క్లిక్ చేయవద్దని పోలీసు అధికారులు సూచనలు జారీ చేసారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

హనుమకొండ జిల్లా, నవంబర్ 25 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 156 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డీవో మేన శ్రీను, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల బోనస్ సొమ్ము రైతుల ఖాతాలలో జమ

**- 8.46 కోట్లు జమ**

**- ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశంలో అదనపు కలెక్టర్ వేణు**

పెద్దపల్లి ప్రతినిధి: జిల్లాలో సన్న రకం వడ్లకు బోనస్ కింద ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు ప్రతిపాదించగా, 320 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటివరకు 268 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని అన్నారు. రామగుండం, మంథని తదితర ప్రాంతాలలో కోతలు ఆలస్యంగా జరుగుతాయని, అక్కడ మినహా ప్రతి చోట దాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల 829 మంది రైతుల నుంచి 189 కోట్ల 15 లక్షల రూపాయల విలువ గల 81 వేల 537.94 మెట్రిక్ టన్నులు ఇందులో దొడ్డు రకం 31 వేల 701, సన్న రకం 49 వేల 836 కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామన్నారు. రైతులకు 80 శాతం మేర 151 కోట్ల 20 లక్షల రూపాయల ధాన్యం డబ్బులు వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు. సన్న రకం ధాన్యం క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 4051 మంది రైతులకు 15 కోట్ల 34 లక్షల రూపాయలు బోనస్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసామని, ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల బోనస్ రైతులకు చెల్లించిందని అన్నారు. ప్రతి మండలానికి 2 ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33 రకాల సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిపై చేస్తున్నారని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్, తేమ యంత్రాలు, 334 హజ్ క్లీనర్, అవసరమైన గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగు నీరు విద్యుత్ సౌకర్యం కల్పించామ ని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక షురూ

నిజామాబాద్: తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనుంది. సంక్రాంతి పండగ నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని ప్రాధమికంగా నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా తొలుత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఎంపిక ప్రక్రియ పూర్తయితే సగం పనులు పూర్తయ్యేనట్లేనని భావిస్తున్నారు. పూర్తి చేసిన లబ్దిదారుల జాబితాను బహిరంగంగా ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. ఈ నెలాఖరు నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించగలిగితే సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణం చేపట్టవచ్చని భావిస్తుంది. వచ్చే నెల మొదటి వారం నుంచి... ప్రస్తుతం తెలంగాణలో కులగణన సర్వే జరుగుతుంది. ఈ సర్వే ఈ నెలాఖరుకు పూర్తయ్యే అవకాశముంది. ఈ సర్వే పూర్తయి వివరాలను కంప్యూటరీకరించిన తర్వాత పూర్తి వివరాలు ప్రభుత్వం వద్దకు అందుతాయి. ఈ నేపథ్యంలో వచ్చే నెల మొదటి వారం నుంచి లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ మొదలు పెట్టినా సంక్రాంతి నాటికి పూర్తవుతుందని పాలకపక్షం అంచనా వేస్తుంది. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇప్పటికే జాప్యం జరిగింది. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల తొలి జాబితాను ప్రకటించాలని భావించింది. కానీ కులగణన జరుగుతుండటంతో అనివార్యంగా వాయిదా పడింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరుపై నిబంధనలు కూడా ఇంకా రూపొందించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు పర్చాలన్న ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా చేపట్టాలని భావిస్తుంది.తెలుపు రంగు రేషన్ కార్డులున్న వారితో పాటు ఇళ్లు లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం ప్రాధమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. గ్రామ స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను కూడా ప్రభుత్వం పూర్తి చేసింది. వాస్తవంగా ఇళ్లులేని నిరుపేద లబ్దిదారులను గుర్తించి వారికి శాశ్వత గృహాలను నిర్మించి ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం నిధులను జత చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. ఇంటి నిర్మాణానికి నాలుగు దశలో ప్రభుత్వం లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయల వరకూ చెల్లిస్తామని చెప్పింది. అయితే తొలి దశలో మాత్రం ఇంటి స్థలం ఉన్న వారికి మాత్రమే పక్కా ఇళ్లు మంజూరు చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. దీంతో తొలి విడత వారికే ఇళ్లు మంజూరు కానున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్థలం లేని లబ్దిదారులను కూడా ఈ పథకానికి ఎంపిక చేసే విధంగా నిబంధనలను రూపొందించనున్నారు. మొత్తం మీద సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు.

# రోడ్లపై సమగ్ర సర్వే ఫారాలు

మెదక్: తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. ఈ సర్వేలో భాగంగా.. అధికారులు ఇళ్లకు వచ్చి వివరాలు సేకరిస్తున్నారు. ఆధార్, ఫోన్ నంబర్లు నమోదు చేసుకుంటున్నారు. ఇంకా కీలకమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అలాంటి సర్వే పేపర్లు ఇప్పుడు నడిరోడ్డు పై దర్శనమిస్తున్నాయి. ఖాళీ పేపర్లు కాకుండా వివరాలు సేకరించిన పేపర్లు రోడ్డుపై పడి ఉండటం ఇప్పుడు సంచలనంగా మారింది. దీనిపై మాజీమంత్రి హరీష్ రావు ఘాటుగా స్పందించారు.'నాడు నడి రోడ్డు ఎక్కిన ప్రజాపాలన దరఖాస్తులు.. నేడు మళ్ళీ నడి రోడ్డుపై ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు.. ప్రజల వివరాల సేకరణ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదీ మరో నిదర్శనం. రోడ్లపై తెలంగాణ ప్రజల బతుకు వివరాలను బట్టబయలు చేయడమేనా మీ సర్వే లక్ష్యం?' అని హరీష్ రావు ప్రశ్నించారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వచ్చిన వివరాల భద్రత డొల్ల అని స్పష్టమవుతున్నది. సైబర్ మోసగాళ్ల చేతికి ఈ వివరాలు చిక్కితే ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రజల గోప్యతా హక్కుకు భంగం కలిగించేలా ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటన పట్ల సీరియస్ గా స్పందించాలని, ప్రజల వివరాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్ ట్వీట్ చేశారు.నవంబర్ 6న సర్వే ప్రక్రియ మొదలైంది. 9వ తేదీ నుంచి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించారు. ఈ సర్వేలో భాగంగా ప్రభుత్వం కేటాయించిన ఎన్యూమరేటర్లు ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్తూ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సర్వేకు పూర్తిగా సహకరిస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం అభ్యంతరాలు, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.పలుచోట్ల ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. తమ వ్యక్తిగత వివరాలను ప్రభుత్వానికి ఎందుకివ్వాలంటూ ఎన్యూమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తుంటే.. ఈ కుటుంబ సర్వేపై సోషల్ మీడియాలో పలు ప్రచారాలు జరుగుతూ.. జనాలను అయోమయానికి గురి చేస్తున్నాయి కుటుంబ సర్వేలో భాగంగా బ్యాంక్ ఖాతా వివరాలు అడగటంపై వస్తున్న విమర్శల పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బ్యాంక్ అకౌంట్ డీటైల్స్ అడగడం లేదని..కేవలం ఉందా లేదా అన్న విషయం మాత్రమే అడుగుతున్నట్టు వివరించారు. బ్యాంక్ ఖాతాకు ఆప్షన్ అడుగుతున్నా మని.. ఆధార్ కార్డు కూడా తప్పనిసరి కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఉద్యోగాలకే ఫస్ట్ ఇయర్...

హైదరాబాద్: ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందా అంటే అవుననే అంటుంది తెలంగాణ ప్రభుత్వం. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించామంటుంది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది తెలంగాణ సర్కార్. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వంలో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులందరికీ నియామక పత్రాలను అందించింది తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్‌ను సైతం ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7,857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది.లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారమే నవంబర్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు. పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8,143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటీనీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16,067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్సుల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6,956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది. ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నిషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5,378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో పూర్తి కావల్సి ఉంది.

# కాంగ్రెస్ తో టచ్ లోకి ఎమ్మెల్యేలు..?

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు ఇంకా ఉన్నాయా.. మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరేందుకు సుముఖంగా ఉన్నారా.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చేసిన కామెంట్స్ ఇందుకు ఊతమిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోకి త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంచలన కామెంట్స్ చేశారు. ఆ చేరికలు కూడా అతి త్వరలోనే ఉంటాయని మహేష్ గౌడ్ ప్రకటించడం విశేషం. హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీని అరెస్ట్ చేస్తే, ప్రధాని మోడీ రాజీనామా చేయక తప్పదని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి వారిని పెంచి పోషిస్తుందని మహేష్ గౌడ్ విమర్శించారు. అలాగే రాహుల్ గాంధీ గతంలోనే చెప్పారని, అదానీకి లాభం చేకూర్చే స్థితిలో కేంద్రం ఉందని చెప్పారన్నారు ఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ చేస్తే ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాల్సి వస్తుందని, అదానీ గ్రూప్ విచ్చలవిడిగా సంపద పెంచుకునేందుకు ప్రధాని అండదండలు ఉన్నాయన్నారు. అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, పార్లమెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ వేసి విచారణ జరపాలన్నారు.ఇక తెలంగాణ రాజకీయ అంశాలపై మహేష్ గౌడ్ సంచలన కామెంట్స్ చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని, అది కూడా కేటీఆర్ తో తిరుగుతున్న ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేల చేరికల అంశం వివాదాస్పదం అవుతుండగా, స్పీకర్ తన అధికారాన్ని ఉపయోగించి నిర్ణయం తీసుకుంటారన్నారు.తమ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణ వ్యాప్తంగా చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులను చూసి ఎమ్మెల్యేలు తమవైపు వస్తున్నారని, త్వరలోనే ఎంతమంది టచ్ లో ఉన్నారన్నది మీడియాకే తెలుస్తుందని మహేష్ గౌడ్ అన్నారు. ఈ కామెంట్స్ ని బట్టి చూస్తే త్వరలో మరో మారు కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని భావించవచ్చు. మరి మహేష్ గౌడ్ చేసిన కామెంట్స్ పై బీఆర్ఎస్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# పోలీసులకు చుక్కలు చూపిస్తున్న బ్యాంకు దోపిడీ

వరంగల్: వరంగల్ బ్యాంకు దోపిడీ కేసు పోలీసులకు చుక్కలు చూపిస్తోంది. లాకర్ సమీపంలో పోలీసులు రక్తపు మరకలు గుర్తించినట్లు తెలిసింది. దీంతో ఈ రెండు ఆధారాలతోనే విచారణ జరపడం పోలీసులకు సవాల్ గా మారింది. ఇప్పటికే ఈ తరహా చోరీలు జరిగిన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని వివిధ స్టేషన్ల పోలీస్ ఆఫీసర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయినా ఎలాంటి బలమైన ఆధారాలు లభ్యం కానట్లు తెలిసింది. దీంతో ఈ కేసును ఛేదించడానికి పోలీసులు తలలు పట్టుకోవాలసి వస్తోంది.వరంగల్ జిల్లా రాయపర్తిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో ఈ నెల 18న అర్ధ రాత్రి భారీ చోరీ జరిగిన విషయం తెలిసిందే. జులాయి సినిమా తరహాలో జరిగిన ఈ చోరీని పక్కా ప్రొఫెషనల్స్ చేసినట్లు తెలుస్తుండగా.. బ్యాంకులో 635 మంది ఖాతాదారుల్లో 497 మందికి సంబంధించిన దాదాపు 19.05 కిలోల బంగారాన్ని దోచుకెళ్లడం తీవ్ర కలకలం రేపింది. ఆ బంగారం విలువ దాదాపు 13.9 కోట్లు ఉంటుందని అంచనా వేస్తుండగా.. ఘటన వెలుగులోకి వచ్చిన తరువాత పోలీసులు రంగ ప్రవేశం చేసి వివరాలు సేకరించారు. ఘటనా స్థలంలో ఎలాంటి ఆధారాలు పోలీసులకు చిక్కకుండా దొంగలు జాగ్రత్త పడ్డారు. కానీ గ్యాస్ కట్టర్ ను వెలిగించేందుకు ఉపయోగించిన అగ్గిపెట్టెను మాత్రం అక్కడే వదిలేశారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఆ అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకోగా.. దానిపై ఉన్న అక్షరాలను బట్టి అది తమిళనాడు రాష్ట్రంలో కొనుగోలు చేసిన అగ్గిపెట్టెగా ఖాకీలు గుర్తించారు. దీంతో ప్రొఫెషనల్ గా చోరీకి పాల్పడిన ముఠా తమిళనాడుకు చెందినదేనా లేదా ఆ మార్గం గుండా వస్తూ తమిళనాడులో కొనుగోలు చేసి ఉంటారా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. కానీ అగ్గిపెట్టె ఆధారంగా కేసును ఛేదించడం పోలీసులకు కఠిన సాధ్యంగా మారింది.గ్యాస్ కట్టర్ తో లాకర్ ను ఓపెన్ చేస్తున్న క్రమంలో ముఠాలో ఒకరికి గాయమైనట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఘటనా స్థలంలో రక్తపు మరకలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తుండగా.. లాకర్ తెరుస్తున్న క్రమంలోనే గాయపడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఆ రోజు రాత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఆరా తీస్తున్నారు. ఏ ఆసుపత్రిలోనైనా వైద్యం చేయించుకుని ఉంటాడా.. లేదా మెడికల్ షాప్ లో మందులేమైనా కొనుగోలు చేసి ఉంటాడా అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.బ్యాంక్ చోరీ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టిస్తుండగా.. పోలీసులు నిందితులను గుర్తించే పనిలో పడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆ నాలుగు టీమ్ల సభ్యులు దొంగల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇప్పటికే కర్నాటకలోని దేవనగరి ప్రాంతంలో కూడా ఇదే తరహా చోరీ జరగగా.. అక్కడి పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడి వివరాలు సేకరించారు. అయినా కూడా పోలీసులకు నిందితులకు సంబంధించిన బలమైన ఆధారాలు ఏమీ దొరకలేదని తెలిసింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు వరంగల్ కమిషనరేట్ అధికారులపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆఫీసర్లను ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండగా.. బ్యాంక్ రాబరీ మూలాల డొంక ఎక్కడ దొరుకుతుందో అనే చర్చ జరుగుతోంది. కాగా రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ కు సంబంధించిన ప్రొఫెషనల్ దొంగలు కూడా ఇదే తరహా చోరీలకు పాల్పడతుంటారని, అలాంటి గ్యాంగుల గురించి కూడా వివరాలు సేకరిస్తున్నట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు. కాగా ఇప్పటికే పోలీసులకు చుక్కలు చూపిస్తున్న ఈ కేసు గుట్టు ఎప్పుడు వీడుతుందో చూడాలి.

# ఫోన్ చేసింది...అంతలోనే బట్టలన్ని ఇప్పి...

**వామ్మో... కొత్త తరహా నేరం**

హైదరాబాద్: ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థికి కిలాడీ లేడీ వీడియో కాల్ చేసి డబ్బులు కాజేసి డబ్బులు కాజేసింది. మొదట్లో కొన్ని డబ్బులు పంపించినా వేధింపులు ఆగకపోవడంతో కుర్రాడు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది.వివరాల్లోకి వెళ్లే ఘట్‌కేసర్‌లోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకుంటున్న 22 ఏళ్ల కుర్రాడు.. చౌదరిగూడ మల్లమ్మకాలనీలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఇదే సమయంలో గురువారం రాత్రి అతని వాట్సాప్‌కు దీక్షికా అగర్వాల్ అనే పేరుతో ఓ వీడియో కాల్ వచ్చింది. ఎవరో తెలియని వ్యక్తి కాల్ చేశారాన్న భావనతో ఆ కుర్రాడు కాల్ లిఫ్ట్ చేశాడు. మొదట్లో బాగున్నావా.? ఎలా చదువుకుంటున్నావు.? అని యోగక్షేమాలు అడుగుతున్నట్లు నటించిన సదరు మహిళా ఒక్కసారిగా నగ్నంగా మారింది.అయితే ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కుర్రాడు కాసేపటికే కాల్ కట్ చేశాడు. అయితే కొన్ని నిమిషాల వ్యవధిలో నగ్నంగా మాట్లాడుతున్న సమయంలో స్క్రీన్ రికార్డును చేసిన వీడియోను విద్యార్థికి పంపించి డబ్బులు డిమాండ్ చేయడం ప్రారంభించింది. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే కుటుంబ సభ్యులకు వీడియోను పంపిస్తానని బెదిరించింది. దీంతో చేసేది ఏంలే మూడు విడతల్లో మొత్తం రూ. 20 వేలు పంపించాడు. అంతకు ఆగని ఆ మహిళ మరింత మొత్తంలో డిమాండ్ చేసింది దీంతో ఏదో జరుగుతోందని భయపడ్డ విద్యార్థి పోచారంఐటీకారిడార్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే పలు జాగ్రత్తలు తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆన్‌నోన్ నెంబర్స్ నుంచి వీడియో కాల్స్ వచ్చినప్పుడు లిఫ్ట్ చేయకుండా ఉండడమే ఉత్తమనని సూచిస్తున్నారు. ఒకవేళ ఎవరని తెలుసుకోవాలనిపిస్తే.. ఫ్రంట్ కెమెరాకు వేలు అడ్డు పెట్టి లిఫ్ట్ చేయాలని చెబుతున్నారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత విషయాలను సేవ్ చేసుకోకూడదు. అలాగే ఆన్‌నోన్ నెంబర్స్ యాడ్ చేసే వాట్సాప్ గ్రూప్‌లలో చేరకూడదు. ఇందుకోసం ప్రైవసీలో ఉండే కొన్ని సెట్టింగ్స్ మార్చుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు.

# పులుల సంచారం.. భయంతో జనం

అదిలాబాద్: ఇదిగో పులి అంటూ ఉంటే ప్రజల నోటికాడ కూడు పోతోంది. కొన్ని వారాల నుంచి ఉపాధి లేక చాలా మంది కూలీలు ఇబ్బంది పడుతున్నారు. ముమ్మరంగా పొలం పనులు సాగే టైంలో పులుల సంచారం కడుపు కొడుతోందని వాపోతున్నారు. వెంటనే అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెద్దపులుల సంచారం ప్రజలకు కునుకు లేకుండానే కాదు కడుపు మాడ్చేస్తోంది. రోజుకో ప్రాంతంలో పశువులపై దాడి చేయడంతో ప్రజలు బెదిరిపోతున్నారు. పనులు చేయించడానికి ఎవరూ సాహసించడం లేదు. రిస్క్ ఎందుకులే అని పనులు మానుకుంటున్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్, అడెల్లి తండా, కుంటాల మీదుగా మహబూబ్ ఘాట్ దాటి మామడ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించింది. అక్కడ భుర్కరేగడి అటవి ప్రాంతంలో ఎద్దుపై దాడి చేసింది. అక్కడే విశ్రాంతి తీసుకొని పెంబి తాండలోకి ఎంట్రీ ఇచ్చింది. అక్క వంకతుమ్మ సరిహద్దు ప్రాంతంలో సంచరిస్తూ మరో ఎద్దును హత మార్చింది.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని నాగపూర్, చీమనాయక్ తండ సరిహద్దు మీదుగా చాందోరి, రాజుగుడా ప్రాంతంలో ప్రజలకు కనిపించింది. అక్కడ ఎద్దుపై దాడి చేసి వెళ్లిపోతున్న పులిని స్థానిక ప్రజలు, రైతులు, కూలీలు చూశారు. వారంతా భయాందోళనకు గురై అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు. తర్వాత నార్నూర్ మండలంలోని చోర్ గావ్ సమీపంలోని పత్తి చేనులో పశువును హతమార్చింది. ట్రాక్ కెమెరాలకి కూడా చిక్కింది. తర్వాత రోజు పూనాగూడా సమీపంలో కనిపించింది. అక్కడి నుంచి మహారాష్ట్రకు చేరుకుంటుందని అధికారులు భావిస్తున్నారు. “జానీ” అనే మగ పులి ఆడ పులి కోసం వెతుకుతోందని అధికారులు చెబుతున్నారు. ఆ రెండు కలిసి పిల్లలు పుట్టి అవి వేట నేర్చుకునే వరకు పులులు ఆ ప్రాంతంలోనే ఉంటాయని అంటున్నారు. పులుల సంచారంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు. ఏదో చోట పశువులపై దాడి చేస్తుందన్న సమాచారంతో భయపడి పోతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తుందో అర్థం కావడం లేదంటూ వాపోతున్నారు. చాందోరి, రాజుగూడా, చోర్ గావ్ సమీపంలో పులి సంచారంచి పశువులపై దాడి చేయడంతో పత్తి చేలల్లో పని చేస్తున్న వారంతా ఇళ్లకు పరుగులు తీశారు. పంటచెలల్లో ఉన్న పశువులు, మేకలను ఇళ్ళ వద్దకు తీసుకువచ్చారు. అసలే పత్తి సీజన్.. పత్తి ఏరి అమ్ముకుంటే తప్ప పూట గడవదు. ఇలాంటి టైంలో పులి సంచారంతో నిరుపేద రైతులు ఉపాధి కోల్పోతున్నారు. పత్తి ఏరడానికి కూలీలు దొరకడం లేదని, రైతులు కూలీలకు చెల్లించాల్సిన కూలీ కూడా చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరికొందరు రైతులు. పులి భయంతో వణికిపోతూ.. కూలీలేవరూ పత్తి ఏరడానికి రావడం లేదని వాపోతున్నారు. పులిని వేరే ప్రాంతానికి పంపించగలిగితే తమ పత్తి తీసి అమ్ముకోవచ్చని అంటు?నారుపులి పశువులపై దాడి చేసి హతమార్చే సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు మాట్లాడారు. పులి ఎటువైపు నుంచి ఎలా వచ్చింది? ఎలా దాడి చేసింది అప్పుడు ఆ సమయంలో వారంతా ఏం చేశారనే విషయాలను వివరించారు. తాము వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా హఠాత్తుగా ఎటువైపు నుంచి వచ్చిందో పులి పశువులపై దాడి చేసిందని అన్నారు. పశువుల అరుపులతో ఉలిక్కిపడి చూసేసరికి పులి ఉందని తెలిపారు. భయపడి తామూ కేకలు వేశామన్నారు. పులి అక్కడి నుంచి వెళ్లిపోయినా పనులు ఆపేసి ఇళ్లకు వెళ్లిపోయామన్నారు. అటవీశాఖ అధికారులు కూడా పులి సంచరించే ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పులికి ఎలాంటి హాని చేయొద్దని చెబుతున్నారు. కొన్ని రోజుల పాటు వ్యవసాయ పనులు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. రైతులు, కూలీలు పత్తి ఏరడానికి వెళ్లొద్దని, చీకటి పడక ముందే ఇంటికి చేరుకోవాలని హితవు పలుకుతున్నారు. పులుల మధ్య ఇరుక్కుపోయిన జనాలు ఉపాధిని కోల్పోతున్నామని వాపోతున్నారు.

# స్పీకర్ చేతిలో గులాబీ నేతల భవితవ్యం

హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై హైకోర్టులో అందరూ ఊహించిన తీర్పే వచ్చింది. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోండి అంటూ స్పీకర్ కు సూచించింది హైకోర్టు. ఒకటి న్యాయవ్యవస్థ, ఇంకొకటి శాసన వ్యవస్థ. వేటికవే స్వతంత్రత ఉంది. ఎవరైనా సరే చట్టప్రకారం నడుచుకోవాలి. పదో షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దానికి ఇంత సమయం అంటూ ఏదీ లేదు. అందరినీ విచారించి, వివరణ తీసుకుని చేయాల్సి ఉంటుంది. గులాబీ బాపు జాతకం అస్సలు బాగున్నట్లు కనిపించడం లేదు. ఒకప్పుడు పట్టిందల్లా బంగారం అన్నట్లు ఉండేది. గురు మహర్దశ నడిచింది. కానీ ఇప్పుడు కాదు. నాడు అధికారం ఉన్నప్పుడు ఎమ్మెల్యేల చేరికల గురించి సారు దంచిన డైలాగ్స్ చూశారు కదా. ఏరు దాటక ముందు ఒకటి, ఏరు దాటాక ఇంకొకటి. మీకే ఆకర్షణ ఉంటే ఎలా వస్తారండీ.. అన్నారు. మరిప్పుడు ఏమైంది మీ ఆకర్షణ? ఎమ్మెల్యేలు ఎందుకు చేజారుతున్నారు? కొంచమైనా అర్థమవుతోందా? మీకు మీరు కంట్రోల్ చేసుకోవాలన్నారు.. ఇతరులపై ఏడ్వడం కరెక్ట్ కాదన్నారు. మరిప్పుడు మీ ఎమ్మెల్యేలు పార్టీ మారితే.. తమరు చేస్తున్నదేంటి సారూ.. అన్న ప్రశ్నలు కాంగ్రెస్ వైపు నుంచి వస్తున్నాయి. అప్పుడు ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు కారెక్కితే కరెక్టు.. ఇప్పుడు కారు దిగి అధికార కాంగ్రెస్ లోకి వెళ్తే మాత్రం రాంగ్. ఇదెక్కడి దిక్కుమాలిన లాజిక్ భయ్యా? అని కడిగిపారేసే వారు ఎక్కువయ్యారు. అంతే కాదు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన అదో భయంకరమైన తప్పు జరిగినట్లు, అన్యాయం జరిగినట్లు.. సీన్ క్రియేట్ చేసుడేందని అన్నది కూడా ఈ పెద్దాయనే. మరిప్పుడు అదే ప్రశ్నలు మీకే ఎదురవుతున్నాయి. గులాబీ పార్టీకి అన్యాయం జరిగితే తామేం చేస్తామన్నది కాంగ్రెస్ నేతల ప్రశ్నటైం ఎప్పుడూ ఒక లెక్కే ఉంటదనుకున్నారో ఏమో మరి. ఇప్పుడు మాత్రం తమ ఎమ్మెల్యేలు పార్టీ మారడం అదో భయంకరమైన తప్పు అన్నట్లుగా గులాబీ పార్టీలో హడావుడి పెరిగింది. అయ్యయ్యో చాలా అన్యాయం జరిగిపోయిందంటూ కోర్టులకెక్కారు. హైకోర్టు, సుప్రీందాకా వెళ్తామన్నారు. మీకే గనుక?, కాపాడుకునే శక్తే గనుక.. ఉండి ఉంటే.. ఇలా జరిగి ఉండేదా అని కాంగ్రెస్ నేతలు పాత డైలాగ్ లను జస్ట్ రిమైండ్ చేస్తున్నారు. మీకు ఆకర్షణ ఉంటే, నాయకత్వ పటిమ ఉంటే ఎందుకు కేసీఆర్ ను ఎమ్మెల్యేలు విడిచిపెడుతారని హస్తం నేతలు అడుగుతున్నారు. చెప్పాలంటే కేసీఆర్ డైలాగులన్నీ ఆయనకే రివర్స్ అయ్యాయి. నిజానికి గులాబీ పార్టీ నుంచి ఇప్పటికి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. అందులో బీఆర్ఎస్ నుంచి గెలిచిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు.. హస్తం పార్టీలో మొదట జాయిన్ అయ్యారు. వారిపై అనర్హత వేటు వేయాలంటూ ఃఖీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితో పాటు దానం నాగేందర్‌పై వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ వేశారుఅయితే ఈ అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ కార్యాలయంలో లేట్ అవుతుండడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబర్ 9న దీన్ని విచారించిన హైకోర్టు సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూల్ ఖరారు చేయాలని తీర్పు ఇచ్చారు. సో అప్పుడు గులాబీ నేతల సంబరం ఒక్కటికాదు. ఇక అయిపోయింది.. స్పీకర్ నిర్ణయం తీసుకోవడమే తరువాయి. బైపోల్స్ వచ్చేస్తాయ్.. ఇక గెలిచేస్తాం.. తడాఖా చూపు తాం.. ఆ ఊహులకు అడ్డే లేకుండా పోయింది. అయితే కలలన్నీ నిజం కావు కదా. తాజాగా హైకోర్ట్ డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో ఆ కలలన్నీ కరిగిపోయాయిసింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ కు వెళ్లారు. వాటిపై ఇటీవలే వాదనలు ముగియగా.. హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూల్ ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలన్నది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ రెండు వేర్వేరు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థలు. ఎవరి పరిధి వారిదే. అందుకే స్పీకర్ కు కోర్టులు ఆదేశాలు ఇవ్వవుచట్టప్రకారం, చట్టానికి లోబడి నిర్ణయాలు తీసుకోవాలని సూచనలు మాత్రమే చేస్తాయి. సో ఇక్కడ జరిగింది చాలా క్లియర్ కట్ మ్యాటర్. టెన్త్ షెడ్యూల్ ప్రకారం స్పీకర్ ఫలానా టైంలోపల నిర్ణయం తీసుకోవాలన్న రూల్ లేదు. ఎందుకంటే వారు పార్టీ ఎందుకు మారారు.. అసలు మారారా లేదా.. మారితే ఎందుకు మారారు. ఏం ఇబ్బంది వచ్చింది.. టెక్నికల్ గా, చట్టపరంగా అన్ని అంశాలను బేరీజు వేసుకుని స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గులాబీ నేతలు అనుకున్నట్లు రాత్రికి రాత్రి తీసుకోవడానికి వీలు పడదు. సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే.. గతంలో ఎమ్మెల్యేలను ఆకర్షించినప్పుడు, ఎల్పీలను విలీనం చేసుకున్నప్పుడు గుర్తుకు రాని అన్యాయం.. ఇప్పుడే గుర్తుకు రావడం అసలు పాయింట్. అప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఇప్పుడు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలనడం మరో పాయింట్. ఇదంతా చూస్తున్న వారు నీవు నేర్పిన విద్యయే.. అన్న పాత పద్యాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నారు. సింపుల్ మ్యాటర్.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసిఅనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు.
ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి స తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దృష్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొక జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివాళా స్థితిలో హిమాచల్

సిమ్లా: ఎన్ని వాగ్దానాలు చేసైనా ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే అన్న కాంగ్రెస్ తీరు ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలను దివాళా తీయిస్తోంది. హామీల పేరుతో వాగ్దానాలు చేసే ముందు కాంగ్రెస్ ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చే మార్గం లేకుండా కోతలు పెడుతోంది. దీనికి తాజా ఉదాహరణ హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం. 2022 ఆఖరులో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ఆకట్టుకునేందుకు ఏకంగా 10 హామీలను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ.. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500, కుటుంబానికి 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పాత పెన్షన్ విధానం అమలు లాంటి ఆచరణకు సాధ్యం కాని ఎన్నో హామీలు గుప్పించింది. అయితే, హిమాచల్ ప్రదేశ్ పరిస్థితి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే స్థితిలో లేదు. ఇవేమీ పట్టించుకోకుండా వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన సుఖ్వీందర్ సింగ్ సుఖూ ప్రభుత్వం ఇప్పుడు హామీలు, సబ్సిడీలపై కోత పెట్టింది. దేశంలో అత్యధిక తలసరి అప్పుల రాష్ట్రంగా హిమాచల్ ప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తికి రూ.1.17 లక్షల అప్పుల భారం ఉంది. ఈ చిన్న రాష్ట్రం అప్పు ఇప్పుడు రూ.86,589 కోట్లకు చేరుకుంది. మరోవైపు కొత్త పింఛను పథకం అమలు వల్లే రాష్ట్రం రుణాలపై కేంద్రం ఆంక్షలు విధించిందని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఒకవైపు ఉన్న అప్పుల భారం, మరోవైపు కొత్త అప్పులపై ఆంక్షలు, పెరిగిన పథకాల భారం ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టాయి. చివరకు పింఛను శాఖలోని పింఛనుదారుల సంక్షేమ నిధి సొమ్మును కూడా ప్రభుత్వం వినియోగించుకుంది. ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలను కూడా వాయిదా వేస్తూ మంత్రివర్గం నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రధానంగా మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వడం వల్ల ఆర్థికంగా భారం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు ఈ పథకాల భారం రాష్ట్రం మోయలేదని భావిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు వాటికి కోత పెట్టడం ప్రారంభించింది. అన్ని కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఈ పథకాన్ని అమలు చేయలేదు. అంతేకాదు, ఇప్పటికే 125 యూనిట్ల విద్యుత్ సబ్సిడీని తగ్గించింది. బీపీఎల్ పరిధిలోని వారికే సబ్సిడీ వర్తిస్తుందని ప్రకటించింది. మొత్తం 14 సబ్సిడీలను తగ్గించేందుకు సిద్ధమైంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని తొలగించి టికెట్‌లో 50 శాతం వసూలు చేయాలని నిర్ణయించింది. ఉచిత నీటి సరఫరా పథకాన్ని నిలిపివేయాలని భావిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను అమలు చేయలేదని ఆరోపణలు కూడా వస్తున్నాయి. మరోవైపు ఉన్న పథకాలకు కూడా కోత పడుతుండటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో వాగ్దానాలు చేసే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో కాంగ్రెస్ కు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, అలవెన్సులు చెల్లించేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, పెన్షన్ సంక్షేమ నిధి నుంచి కూడా డబ్బులు తీసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడమే ఆర్థిక సంక్షోభానికి కారణమని దుయ్యబడుతున్నారు. హామీల పేరుతో గెలిచిన కర్ణాటక, తెలంగాణల్లో కూడా కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. కర్ణాటకలో హామీల అమలు వల్ల రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడింది. దీంతో ధరలను పెంచి ఖజానా నింపుకునేందుకు సిద్ధరామయ్య ప్రభుత్వం యత్నిస్తోంది. మరోవైపు హామీల అమలుపై పునరాలోచన చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. హామీలు అమలు చేయలేని కారణంగానే ఈ డిమాండ్ ను తెరపైకి తెస్తున్నారనే వాదన వినిపిస్తోంది. పైగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా హామీల అమలును పట్టించుకోవడం లేదు. ఒకటి రెండు హామీలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా లబ్ధిదారులందరికీ అందిన పరిస్థితులు కనిపించడం లేదు. ఈ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ తీరు చూస్తోన్న విశ్లేషకులు కేవలం ఎన్నికల్లో గెలవడానికే ఇష్టారాజ్యంగా వాగ్దానాలు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శిస్తున్నారు. పథకాలు, సబ్సిడీల్లో కోత విధించేందుకు హిమాచల్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రేపు కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలు కూడా అదే వైఖరిని అవలంభించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పరిస్థితి కాస్త మెరుగ్గా ఉందని చెప్పుకోవచ్చు. 40ఏళ్ల చంద్రబాబు రాజకీయ అనుభవంతో అచరణకు సాధ్యమయ్యే పథకాలను మాత్రమే ప్రకటించి ప్రజల ఆదరణను చూరగొన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన వాగ్ధాలను నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చెప్పినట్లుగానే పెన్షన్లను పెంచి ప్రతి నెల ఒకటో తేదీన అందజేస్తున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి కూడా శ్రీకారం చుట్టారు. నేడో రేపో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే విషయం పై నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్రం తీవ్ర అప్పుల్లో ఉన్నా దానిని గాడిన పడేయాలంటే సీఎం చంద్రబాబు చేపడుతున్న కార్యచరణను చూసి మిగతా నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం గాజులపల్లి కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాపు, గుమ్నూరు కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి, లక్కేపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లింపు చేయడం తమ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ వెనువెంటనే ట్యాబ్ లో రైతువారి ధాన్యం, ట్రాన్స్పోర్ట్ వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రైతుల పక్షాన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, నాయకులు పర్వవేన మోహన్, వేల్పుల రాజు, తొగరి ఓదెలు, ఇసంపల్లి శ్రీనివాస్, దాది క్రాంతి, పొనగంటి రమేష్, ఎరుకల నరేష్ రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాక్టివ్ మోడ్ లోకి కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత ఢిల్లి లిక్కర్ కేసులో బెయిల్ విడుదల అయిన తరువాత పార్టీ కార్యక్రమంలో ఎక్కడా కనిపించడం లేదు. ఇటీవల గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో హెల్త్ చెక్ అప్ చేసుకున్న కవిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు ఆమె వర్గీయులు అంటున్నారు. మరోవైపు ఆమె దీక్షలో ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. అయితే అసలు ఆమె ఎందుకు కనిపించడం లేదన్న దానిపై ఎలాంటి క్లారిటీ లేదు. దాంతో లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న ఆమె కేసు ఇంకా పూర్తికాక పోవడంతో .. భయపడుతున్నారేమో అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.. ఆ క్రమంలో ఆమె డైరెక్ట్‌గా పీఎం మోడీని టార్గెట్ చేస్తూ పెట్టిన పోస్టు హాట్ టాపిక్‌గా మారిందిఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పై విడుదల అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. 10 రోజుల విశ్రాంతి తీసుకున్న తర్వాత అందరినీ కలుస్తానని అప్పట్లో ప్రకటించారు. ఆగస్టు చివరి వారంలో ఆమెకు బెయిల్ మంజూరైంది. అయితే ఏమైందో ఏమో గాని ఆమె జైలు నుంచి విడుదలై 3 నెలలు గడుస్తున్నా బయట కనిపించడం లేదు. ఎవరిని కలవడం లేదు. ఈ మధ్య కాలంలో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో హెల్త్ చెక్ అప్ చేయించుకుంటే ఆమె కవిత గైనిక్ సమస్యలతో భాదపడుతున్నట్లు వెల్లడించారని ఆమె సన్నిహితులు చెప్పుకొచ్చారు. తీహార్ జైల్లో ఉన్నప్పుడు ఆమె మానసికంగా దెబ్బ తిన్నారని , కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని ఆమె వర్గీయులు ప్రచారం చేశారు. జైల్లో ఉన్నప్పుడు రుద్రాక్ష మాల కావాలని కోర్టును రిక్వెస్ట్ చేసిన కవితకు అనుమతి మంజూరైంది. అప్పటి నుంచి ఆమె ఆ రుద్రాక్ష మాల ధరించే ఉన్నారు. ఇటీవల ఏఐజీ ఆసుపత్రిలో హెల్త్ చెక్ అప్ కోసం వచ్చిన రోజు కూడా ఆమె మెడలో రుద్రాక్ష మాల కనపించారు. దాంతో ఆమె దీక్షలో ఉన్నారని కొందరు చెప్తున్నప్పటికి అది ఎంతవరకు వాస్తవం అనేది మాత్రం తెలియడటం లేదు. ఆమె కాని, ఆమె కుటుంబసభ్యులు కాని వెల్లడిం చడం లేదు. ప్రస్తుతానికి ఎక్కడ విశ్రాంతి తీసుకుంటున్నారో ఎవరికి తెలియదు. కేసీఆర్ తో పాటుగా ఎర్రవల్లి ఫాం హౌస్ లోనే కవిత ఉంటున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతుంది. బతుకమ్మ రోజు కవిత బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ ఆమె మాత్రం పూర్తి స్థాయి విశ్రాంతిలోనే ఉన్నారు. ఎక్కడ కనిపించలేదు. జాగృతి కమిటీలు రద్దు చేసిన కవిత కొత్త కమిటీల పైన దృష్టి పెట్టలేదని తెలుస్తుంది. ఆమె గతంలో ఉన్న మాదిరిగా ప్రభుత్వం పై దూకుడు కొనసాగిస్తారా? లేకపోతే సైలెంట్ అవుతారా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తుంది. ప్రస్తుతానికైతే కవిత ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారనేది ఎవరికీ అంతుపట్టడం లేదు. ఆమెకు ఏమైందో చెపుతారనుకుంటే అటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు రావడం లేదు. అన్న కేటీఆర్ కూడా దానిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వడం లేదు. ఢిల్లి లిక్కర్ కేసులో బెయిల్ పై మాత్రమే బయట ఉన్న కవిత కేసు పూర్తి కాలేదని భయపడుతున్నారా అన్న చర్చ కూడా జరిగింది .. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు కవిత తనను జైల్లో పెట్టిన వారిని ఎవరినీ వదలను అని హెచ్చరించారు. తరువాత ఏమైంది ఏమో గాని ఆమె మాత్రం సైలెంట్ అయిపోయారు. అయితే పార్టీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఆమె వచ్చే ఏడాదిలో ఆమె బయటకు వస్తారని.. జాగృతి నూతన కమిటీల ఏర్పాటు చేస్తారని, బీసీ సబ్ ప్లాన్ పై జిల్లాల్లో పర్యటించి వరుస సమీక్షలు నిర్వహిస్తారని.. ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు కార్యక్రమాలు రూపొందిస్తారంట. దానికి తగ్గట్లే కవిత గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసినట్లు కనిపిస్తున్నారు. తాజాగా ఆమె ఆమె ట్విట్టర్లో ప్రత్యక్షమయ్యారు. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ టార్గెట్‌గా సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్టు ఇప్పుడు వైరల్ అవుతుంది. అఖండ భారతంలో అదానికో న్యాయం. ఆడబిడ్డకో న్యాయమా? అని ఆమె ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్న అదానీనని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా? ఎన్నిసార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా? అని కవిత తన ట్వీట్లో ఎత్తి పొడిచారు. అదానీ గ్రీన్ సంస్థ డైరెక్టర్లకు అమెరికా న్యాయశాఖ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను దుమారం రేపింది. షేర్ మార్కెట్ ప్రారంభానికి ముందే ఈ నోటీసులు రావడంతో..అదానీ గ్రూప్స్ భారీ నష్టాన్ని చవిచూశాయి. రూ. 2 లక్షల కోట్లు నష్టం వాటిల్లింది. మరోవైపు పొలిటికల్ పరంగానూ రచ్చ రచ్చ అవుతోంది. ప్రతిపక్ష పార్టీలు అదానిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. జేపీసీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తు న్నాయి. ఆ క్రమంలో ఎమ్మెల్సీ కవిత ప్రధాని మోడీని ఎత్తిపొడు తస్తూ పెట్టిన పోస్టు వైరల్ అవుతుంది. ఏదేమైనా బెయిల్ తర్వాత కవిత సోషల్ మీడియాలోనైనా కనిపించడం గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోందంట.

## ధాన్యం కొనుగోళ్ల తీరు పరిశీలన

### ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని ఆదేశం...

కమాన్ పూర్: ధాన్యం కొనుగోలు వెంటనే ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ కోరారు.
పాలకుర్తి మండలంలోని ఈసాలాతక్కలపల్లి ,కొత్తపల్లి ,బసంత్ నగర్ ,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ సందర్శించారు.. సన్నరకాలను గుర్తించే పరికరాలు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు , ఏవైనా అనుమానాలుంటే ఏఈవో ను సంప్రదించి గ్రెయిన్ కాల్లిపర్ పరికరంలో చూసి రైతులకు అవగాహన వారు కల్పిస్తారని పేర్కొన్నారు.
కొనుగోలు కేంద్రాల్లో ఒకే అన్న తర్వాత మిల్లర్లు ఏమైనా ఇబ్బంది పెడితే వాటిని పరిష్కరించే బాధ్యతను సైతం ఏఈవోలకే అప్పగించారు. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో లేని వాటికి కేంద్రాల్లో ఏఈవోలు గ్రెయిన్ కాల్లిపర్ పరికరంతో గింజ పొడవు, వెడల్పు కొలతలు తీస్తారు. నిర్ణీత ప్రమాణాలకు లోబడి ఉంటే జాబితాలో లేకున్నా బోనస్ వస్తుంది అని స్పష్టం చేశారు. అనంతరం ట్యాబ్‌ఎంట్రీలు ఎందుకు లేట్ చేస్తున్నారని సొసైటీల సభ్యులను ప్రశ్నించారు. ట్యాబ్‌ఎంట్రీ లేట్చేయడం వల్ల రైతులకు బ్యాంకుల్లో డబ్బులు ఆలస్యమవుతాయానీ తెలిపారు , వడ్లు కొనుగోలు ప్రక్రియ ముగియగానే వెంటవెంటనే లారీల్లో మిల్లులకు తరలించాలని, లేకుంటే సెంటర్ ఇన్చార్జిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని, మిల్లర్లు దిగుమతి చేసుకోనట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఏరోజుకారోజు టాబ్లో నమోదు చేసి రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు.

# రామగుండం ఎమ్మార్పీఎస్. ఎంఎస్ పి కార్పొరేషన్ సమావేశ

రామగుండం : రామగుండం ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి కార్పొరేషన్ స్థాయి సమావేశం రామగుండం ఎమ్మార్పీఎస్. ఎంఎస్ పి కార్పొరేషన్ ఇంచార్జి రేను కుంట్ల సాగర్ మాదిగ, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా కో ఆర్గనైజర్ రుద్రారావు రామచందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సై వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 రోజులు గడిచిన మాట నిలబెట్టుకోలేదని రామచందర్ మాదిగ అన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు తలగి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో జాప్యం చేయడం సరైనది కాదని వారు అన్నారు. కొంతమంది మాలల ఎం ఎల్ లు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని చేవెళ్ల డిగ్రీలైజేషన్ దిక్కిరించి మాట్లాడుతున్న వారిని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కే ఆర్ నాగరాజు, పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అస్సాం ఉందని దయబట్టారు
కావున ముఖ్యమంత్రి ఇప్పటికైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేకుంటే మాదిగ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు వివిధ కారణాల చేత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దూరం ఉన్న కన్నూరి ధర్మేందర్ మాదిగను ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎంఎస్పీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఇంచార్జ్ రేనుకుంట్ల సాగర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి దశరథం మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె బాబు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు కాసిపేట రాజయ్య, మాతంగి కుమార్, కాంపల్లి స్వామి, కాంపల్లి శ్రీనివాస్, ఈదినూరి కొమరయ్య, అట్లూరి రాములు, రాచర్ల రాజేశం, రాచపల్లి రవి, కన్నూరి డాని, కన్నూరి చిన్న, తదితరులు పాల్గొరు.

# త్వరలో వికసిత్ భారత్ - యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమం.

**- మేరా యువభారత్ వేదికగా ప్రారంభం కాబోతున్న వికసిత భారత్ ఛాలెంజ్..**

**- నవంబర్ 25 నుంచి డిజిటల్ క్విజ్**

**- జిల్లా యువజన అధికారి అన్వేష్**

జయశంకర్ భూపాలపల్లి: యువత భాగస్వామ్యం కోసం భారత ప్రభుత్వం ఒక కొత్త వేదికను ప్రారంభించింది. 2025 లో జరిగే నేషనల్ యూత్ ఫెస్టివల్ స్థానంలో 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్'ను ప్రారంభించనున్నారు. జాతీయాభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్న ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా దీ నిని రూపొందించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి జిల్లా అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతు 2025 జనవరి 11, 12 తేదీల్లో జాతీయ యువజనోత్సవం (నేషనల్ యూత్ ఫెస్టివల్) సందర్భంగా వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ జరుగుతుందని కేంద్ర క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ ఈ వారం మొదట్లో ప్రకటించినట్లు తెలిపారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 3,000 మంది యువనేతల మధ్య ముఖాముఖి జరగనుంది. వికసిత భారత్ ఛాలెంజ్ అనేది నాలుగంచెల పోటీ. యువత ఇందులో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవచ్చు. యావత్ భారతదేశంతో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా లో 2024 నవంబర్ 25 నుంచి డిసెంబర్ 5 వరకు అఖిల భారత డిజిటల్ క్విజ్ పోటీలతో వికసిత భారత్ ఛాలెంజ్ మై భారత్ వెబ్సైట్లో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న వారంతా ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. మేరా యువభారత్ (ఎంవై భారత్) వేదికగా జరిగే ఈ క్విజ్ లో భారత్ సాధించిన ప్రముఖ విజయాలపై వారి పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు. వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ - నేషనల్ యూత్ ఫెస్టివల్, 2025కు సంబంధించిన అన్ని వివరాలూ మేరా యువభారత్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయి.

వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ప్రధాన లక్ష్యాలను ప్రస్తావిస్తూ.. రెండు ప్రధాన లక్ష్యాల ఆధారంగా ఈ యేడు జరిగే కార్యక్రమానికి ప్రణాళికను రూపొందించినట్లు అన్వేష్ చింతల పేర్కొన్నారు. మొదటిది- రాజకీయాల్లోకి కొత్త యువనేతలను తీసుకురావడం. రాజకీయేతర నేపథ్యం ఉన్న లక్ష మంది యువతను ఈ రంగంలో భాగస్వాములను చేయాలని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గౌరవ ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా దీనిని చేపట్టబోతున్నారు. రెండోది- పారదర్శకమైన, ప్రజాస్వామిక, ప్రతిభ ఆధారిత ఎంపిక విధానం ద్వారా వికసిత భారత్ కోసం యువత అర్థవంతమైన సహకారాన్ని అందించేలా చూడడం.

వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ముఖ్య లక్ష్యాలను వివరిస్తూ.. "యువ ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం, వికసిత భారత్ కోసం వారి ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికను అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం" అని చెప్పారు.

# ఐపీఎల్ వేలం... నితీశ్ రాణాను రూ.4.20 కోట్లకు కొనుగోలు చేసిన రాజస్థాన్

**నితీశ్ కోసం పోటీ పడిన చెన్నై, బెంగళూరు**

**నితీశ్ రాణా కనీస ధర రూ.1.50 కోట్లు**

**భువనేశ్వర్ కుమార్‌ను రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసిన బెంగళూరు**




భారత ఆటగాడు నితీశ్ రాణాను రాజస్థాన్ రాయల్స్ 4.20 కోట్లకు కొనుగోలు చేసింది. అతని కనీస ధర రూ.1.50 కోట్లుగా ఉండగా, దాదాపు మూడు రెట్లకు కొనుగోలు చేసింది. నితీశ్ గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడాడు. నితీశ్ కోసం చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ మధ్య పోటీ కనిపించింది. చివరకు రాజస్థాన్ కొనుగోలు చేసింది. అవసరమైన సమయంలో వేగంగా బ్యాటింగ్ చేయడంతో పాటు మంచి మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా గుర్తింపు పొందాడు.

రాణా కోసం తొలుత చెన్నై బిడ్డింగ్ ప్రారంభించింది. రాజస్థాన్ రూ.1.60 కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఈ ఫ్రాంచైజీల మధ్య పోటీతో ధర కాస్త రూ.2.20 కోట్లకు చేరుకుంది. ఆ తర్వాత బెంగళూరు కూడా రాణా కోసం పోటీ పడింది. చివరకు రాజస్థాన్ రూ.4.20 కోట్లకు దక్కించుకుంది.

2016లో ఐపీఎల్ ఆరంగేట్రం చేసిన రాణా ఐపీఎల్‌లో స్థిరమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. 107 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 28.34 సగటుతో 2,636 పరుగులు చేశాడు. ఎలాంటి ఒత్తిడి పరిస్థితులను ఎదుర్కొనే బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 2025 ఐపీఎల్‌కు ముందు కోల్‌కతా అతనిని వదులుకుంది. కానీ ఐపీఎల్ పూల్ ఆటగాళ్ల జాబితాలో అతను ఫేవరేట్ ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు.


ఐపీఎల్ వేలం రెండో రోజు ప్రారంభమైంది. ఫ్రాంచైజీలు తమ వద్ద ఉన్న డబ్బుతో ఆటగాళ్లను కొనుగోలు చేస్తున్నాయి. ఇతర ఆటగాళ్ళ విషయానికి వస్తే వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ రూ.3.2 కోట్లకు, మార్కో జాన్సెన్‌ను పంజాబ్ రూ.7 కోట్లకు కొనుగోలు చేసింది. ఇతని కనీస ధర రూ.1.25 కోట్లు కావడం గమనార్హం. శామ్ కుర్రాన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.2.40 కోట్లకు మళ్లీ కొనుగోలు చేసింది. ఆస్ట్రేలియాకు చెందిన జోస్ ఇంగ్లీష్‌ను పంజాబ్ కింగ్స్ రూ.2.60 కోట్లకు తీసుకుంది. సౌతాఫ్రికా ఆటగాడు రియాన్ రికెల్‌టన్‌ను ముంబై ఇండియన్స్ రూ.1 కోటికి కొనుగోలు చేసింది.

ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యాను బెంగళూరు రూ.5.75 కోట్లకు తీసుకుంది. తుషార్ దేశ్‌పాండేను రాజస్థాన్ రూ.6.50 కోట్లకు కొనుగోలు చేసింది. టీమిండియా ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ కనీస ధర రూ.2 కోట్లు కాగా, బెంగళూరు రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ముకేశ్ కుమార్‌ను ఢిల్లీ రూ.8 కోట్లకు, దీపక్ చాహర్‌ను ముంబై రూ.9.25 కోట్లకు, ఆకాశ్ దీప్‌ను లక్నో రూ.8 కోట్లకు, ఫెర్గూన్‌సన్‌ను పంజాబ్ రూ.2 కోట్లకు, ఆఫ్ఘన్ స్పిన్నర్ గజన్‌ఫర్‌ను ముంబై రూ.4.80 కోట్లకు తీసుకున్నాయి. అజింక్యా రహానే, పృథ్వీషా, మయాంక్ అగర్వాల్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు.

# భళారే పంత్ అయ్యారే అయ్యర్

ఐపిఎల్2025 వేలంలో కాసుల వరద పారింది. స్టార్ బ్యాట్స్‌మన్లు రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ రికార్డు స్థాయిలో ధర పలికారు. జెడ్డా కేంద్రంగా సాగిన వేలం ప్రక్రి యలో రూ.27కోట్లకు రిషబ్‌ను లక్నో సూపర్ జెయింట్స్ దక్కించుకుంది. శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసుకుంది. వెంకటేష్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు

కోల్‌కతా సొంతం చేసుకుంది. ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ యజువేంద్ర చాహల్ వేలంలో సత్తా చాటారు. రూ.18కోట్లకు అర్ష్‌దీప్‌ను పంజాబ్ దక్కించుకోగా..చాహల్‌ను కూడా అంతే ధరకు కొనుగోలు చేసు కుంది. ఈ సారి వేలంలో అత్యంత నిరాశ ఎదురైంది కెఎల్ రాహుల్‌కే. అంచనాలను తారుమారు చేస్తూ రూ.14కోట్లకే ఢిల్లీ అతడ్ని సొంతం చేసుకుంది. ఈసారి రాహుల్‌కు రూ.25కోట్ల వరకు పలకవచ్చునని ఊహాగానాలు వెల్లువెత్తాయి. గత ఏడాది వేలంలో రూ.27కోట్లు పలికిన మిచెల్ స్టార్క్‌ను ఈ సారి ఢిల్లీ రూ.11.75కోట్లకే దక్కించుకో వడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన స్టార్ బౌలర్ సిరాజ్‌ను రూ.12.25 కోట్లకు గుజరాత్ సొంత చేసుకుంది. షమీని సన్‌రైజర్స్ రూ.10కోట్లకు దక్కించుకుంది.ఐపిఎల్ వేలంలో భారత యువ ఆటగాడు రిషభ్ పంత్‌పై కాసుల వర్షం కురిసింది. అతను ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. లఖ్ నవూ ఏకంగా రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. పంత్ కోసం లఖ్ నవూ,




బెంగళూరు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు లఖ్‌నవూ రికార్డు ధరకు అతడిని దక్కించుకుంది. టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ కైవసం చేసుకుంది. టీమిండియా పేసర్ అర్షదీప్ సింగ్‌కు పంజాబ్ భారీగా వెచ్చించింది. రూ.18 కోట్లకు అతన్ని దక్కించుకుంది. ఇక కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న సౌతాఫ్రికా పేసర్ కగిసో రబాడను రూ.10.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకోగా, కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను రూ.15.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.

# హెడ్ అర్ధశతకం..ఆసీస్ 136/5

పెర్త్ టెస్టులో టీమిండియా బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో ఆసీస్ బ్యాట్స్ మెన్లను కట్టడి చేస్తున్నారు. దీంతో పరుగులు చేసేందుకు ఆసీసీ బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు. అయితే, ట్రావిస్ హెడ్ మాత్రం టీమిండియా బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈక్రమంలో హెడ్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్ లో మార్ష్ కూడా దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇద్దరూ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా 37 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది.

క్రీజులో హెడ్(84), మార్ష్(37)లు ఉన్నారు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ మూడు వికెట్లు బుమ్రా రెండు వికెట్లు పడగొట్టారు. ఆస్ట్రేలియా విజయానికి ఇంకా 388 పరుగులు కావాల్సి ఉండగా.. టీమిండియాకు 5 వికెట్లు కావాలి.

# కింగ్, ప్రిన్స్ శతక మోత

**- యశస్వి 161, కోహ్లి 100**

**- పెర్త్ టెస్టులో గెలుపు ముంగిట భారత్**

**- భారత్ రెండో ఇన్నింగ్స్ 487/6 డిక్లేర్డ్**

**- ఆసీస్ లక్ష్యం 534, ప్రస్తుతం 12/3**



పెర్త్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో టీమ్ ఇండియా విజయం ముంగిట నిలిచింది. 534 పరుగుల రికార్డు ఛేదనలో ఆతిథ్య ఆస్ట్రేలియా 4.2 ఓవర్లలో 12/3తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. పేసర్లు జశ్‌ప్రీత్ బుమ్రా (2/1), మహ్మద్ సిరాజ్ (1/7) ఆసీస్ బ్యాటర్లను వణికించారు. ఆసీస్ విజయానికి మరో 522 పరుగులు అవసరం కాగా.. భారత్ విజయానికి ఏడు వికెట్ల దూరంలో నిలిచింది. అంతకుముందు.. భారత క్రికెట్ కింగ్, ప్రిన్స్ శతక మోత మోగించారు. యశస్వి జైస్వాల్ (161, 297 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (100 నాటౌట్, 143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీలతో కదం తొక్కారు. కెఎల్ రాహుల్ (77, 176 బంతుల్లో 5 ఫోర్లు) అర్ధ సెంచరీతో మెరువగా.. నితీశ్ కుమార్ రెడ్డి (38 నాటౌట్, 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), వాషింగ్టన్ సుందర్ (29, 94 బంతుల్లో 1 సిక్స్), దేవదత్ పడిక్కల్ (25, 71 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. 134.3 ఓవర్లలో 487/6 పరుగుల వద్ద భారత్ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించింది. నేడు నాల్గో రోజు ఆటలో టీమ్ ఇండియా గెలుపు లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.

యశస్వి అదరగొట్టాడు

ఓవర్‌నైట్ స్కోరు 172/0తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. ఓపెనర్ల మెరుపులతో పెర్త్ టెస్టుపై తిరుగులేని పట్టు సాధించింది. యశస్వి జైస్వాల్ కాస్త దూకుడు పెంచి ఆడగా.. రాహుల్ తనదైన శైలిలోనే పరుగులు పిండుకున్నాడు. 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 205 బంతుల్లో సెంచరీ సాధించాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఆసీస్ గడ్డపై తొలి టెస్టులోనే శతకం సాధించిన అతి పిన్న వయస్కుడిగా యశస్వి నిలిచాడు. సెంచరీ అనంతరం జోరు పెంచిన జైస్వాల్.. మరో 70 బంతుల్లోనే 150 మార్క్ చేరుకున్నాడు. ద్వి శతకం ఊరిస్తుండగా సహనం కోల్పోయిన జైస్వాల్.. ఆసీస్ పార్ట్‌టైమ్ పేసర్ మార్ష్‌కు వికెట్ కోల్పోయాడు. రాహుల్ 77 పరుగుల వద్ద వికెట్ కోల్పోయాడు. దీంతో 201 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తొలి సెషన్లో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయిన భారత్.. రెండో సెషన్లో నాలుగు వికెట్లు చేజార్చుకుంది. పడిక్కల్ కాసేపు క్రీజులో నిలిచినా.. నిలకడగా ఆడలేదు. 275/1తో పటిష్టంగా కనిపించిన భారత్.. రిషబ్ పంత్ (1), ధ్రువ్ జురెల్ (1) సహా జైస్వాల్ వికెట్లతో 321/6కి పరిమితమైంది. చివరి నాలుగు వికెట్లను ఆసీస్ పడగొడుతుందనే అనిపించింది.

కొంతకాలంగా అంచనాలను అందుకోలేకపోతున్న విరాట్ కోహ్లి.. అచ్చొచ్చిన ప్రత్యర్థి ఆసీస్‌పై శతకంతో చెలరేగాడు. లంచ్ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన కోహ్లి మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా సహనంగా ఆడాడు. వాసింగ్టన్ సుందర్ (29) జతగా కోహ్లి కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. వికెట్ల పతనం అడ్డుకున్న ఈ జోడీ 176 బంతుల్లో 89 పరుగులు జోడించింది. లయాన్ ఓవర్లో భారీ షాట్‌కు వెళ్లిన సుందర్ వికెట్ కోల్పోయాడు. క్రీజులోకి కోహ్లికి జతకలిసిన తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి (38 నాటౌట్) ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. వచ్చీ రాగానే సిక్సర్ బాదిన నితీశ్ కుమార్..ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు కొట్టిన నితీశ్ 27 బంతుల్లోనే 38 పరుగులు చేశాడు. లబుషేన్ ఓవర్లో స్వీప్ షాట్‌తో బౌండరీ బాదిన విరాట్ కోహ్లి 'వంద' అభివాదం చేశాడు. 8 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టిన విరాట్ కోహ్లి ఆసీస్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నాడు. అవుట్‌ఫీల్డ్ మరీ నెమ్మదిగా ఉండటంతో భారత్ విలువైన పరుగులను కోల్పోయింది. నితీశ్, కోహ్లి జోడీ 54 బంతుల్లోనే 77 పరుగులు జోడించారు. దీంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 487/6 పరుగులు చేసింది. ఆధిక్యం 533 పరుగులు ఉండటంతో.. కోహ్లి సెంచరీ సాధించగానే బుమ్రా భారత ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించాడు. ఆసీస్ బౌలర్లలో స్పిన్నర్ నాథన్ లయాన్ (2/96) రెండు వికెట్లు పడగొట్టగా.. స్టార్క్, కమిన్స్, హాజిల్‌వుడ్, మార్ష్‌లు తలా ఓ వికెట్ పడగొట్టారు. హాజిల్‌వుడ్ ఇన్నింగ్స్ అసాంతం మెరుపు బంతులు సంధించినా వికెట్ల వేటలో సఫలం కాలేదు.

# ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయాస్ అయ్యర్

**జెడ్డాలో జరిగిన వేలంలో 26.75 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్‌కు అమ్మకం**




జెడ్డా: ఐపిఎల్ వేలం 2025లో 25 కోట్ల రూపాయల మార్కును అధిగమించిన మొదటి ఆటగాడిగా శ్రేయాస్ అయ్యర్ చరిత్రలో నిలిచాడు. దీంతో ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ ని వారి మూడవ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌కు నడిపించిన తర్వాత, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు తీసుకున్నారు. దీంతో గత ఎడిషన్లో రూ. 24.75 కోట్లకు కెకెఆర్ కి విక్రయించబడిన మిచెల్ స్టార్క్ మునుపటి అత్యధిక స్థాయి మార్కుని అధిగమించాడు. అతని ఐపిఎల్ రికార్డులలో 115 మ్యాచ్‌లలో 3127 పరుగులు ఉన్నాయి, 127.48 స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. అతను 2015లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) తరపున ఐపిఎల్ అరంగేట్రం చేసాడు, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డును కూడా గెలుచుకున్నాడు.

అతను 2022లో కెకెఆర్ కి వెళ్లి జట్టుకు కెప్టెన్ అయ్యాడు. ఒక అనూహ్య చర్యలో భాగంగా జట్టు అతన్ని మెగా వేలానికి ముందే విడుదల చేసింది.

# పెర్త్ టెస్టులో భారత్ ఘన విజయం

**పెర్త్ వేదికగా భారత్, ఆసీస్ తొలి టెస్టు**

**295 పరుగుల తేడాతో టీమిండియా గెలుపు**

**534 పరుగుల భారీ లక్ష్యఛేదనలో 238 రన్స్‌కే ఆసీస్ ఆలౌట్**

**అర్ధ శతకం (89)తో ట్రావిస్ హెడ్ ఒంటరి పోరాటం**

**జస్ప్రీత్ బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు**




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టు ఘన విజయం సాధించింది. 534 పరుగుల భారీ లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన ఆతిథ్య ఆస్ట్రేలియా 238 పరుగులకే ఆలౌట్ కావడంతో టీమిండియా 295 రన్స్ తేడాతో గెలిచింది.

ఓవర్‌నైట్ స్కోర్ 12/3తో నాలుగో రోజు ఆట కొనసాగించిన ఆసీస్ మరో ఐదు పరుగులు జోడించి ఉస్మాన్ ఖవాజా వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ ద్వయం కొద్దిసేపు భారత బౌలర్లను నిలువరించింది.

ఐదో వికెట్‌కు ఈ జోడి 62 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. అయితే, మహ్మద్ సిరాజ్ ఓ అద్భుతమైన బంతితో స్మిత్‌ను బోల్తా కొట్టించాడు. ఈ క్రమంలోనే ట్రావిస్ హెడ్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్‌తో కలిసి స్కోర్ బోర్డును పరిగెత్తించాడు. 89 పరుగులు చేసి సెంచరీ వైపు దూసుకెళ్తున్న హెడ్‌ను బుమ్రా పెవిలియన్‌కు పంపాడు. దీంతో మార్ష్, హెడ్ నెలకొల్పిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం స్వల్ప వ్యవధిలోనే మిచెల్ మార్ష్ (47), మిచెల్ స్టార్క్ (12) వికెట్లను కోల్పోవడంతో ఆసీస్ ఓటమి ఖాయమైంది. చివరికి ఆతిథ్య జట్టు 58.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌట్ అయింది.

భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో 3 వికెట్లు తీశారు. అలాగే వాషింగ్టన్ సుందర్ 2, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 8 వికెట్లతో (మొదటి ఇన్నింగ్స్ లో 5, రెండో ఇన్నింగ్స్‌లో 3) రాణించిన కెప్టెన్ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

కాగా, ఈ విజయంతో ఐదు మ్యాచుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ 0-1తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. ఇక రెండో టెస్టు వచ్చే నెల 6 నుంచి 10వ తేదీ మధ్య అడిలైడ్‌లో జరగనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**